LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,146 | పేజీలు -12 | బుధవారం - 25 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# హైదరాబాద్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్

## మెరుగైన వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం

- మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పిస్తాం: సీఎం రేవంత్
- ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు.. పార్టీలు అపోహలు సృష్టించకూడదు
- మీరు సలహాలు ఇస్తే తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం..
- అందరం కలిసి హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం



హైదరాబాద్: ఎంతో ఘన చరిత్ర ఉన్న హైదరాబాద్‌లో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయి. నగరంలో వాహనాల సంఖ్య పెరిగింది. అందుకు తగ్గట్టుగా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశాం. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా మిగతా.. 2లో



2లో

## అమెరికా మా షరతులకు అంగీకరిస్తేనే యుద్ధం ఆగుతుంది: ఇరాన్

- అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల విషయంలో కీలక పరిణామం
- అమెరికా మెత్తబడినప్పటికీ ఇరాన్ మాత్రం తన వైఖరిని స్పష్టం

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి: కేటీఆర్

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది



2లో

అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారు



# మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం

### సీఎం చంద్రబాబు

- ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి
- డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యం
- ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం

## మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధం



2లో

రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుంది

ఢిల్లీ: షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు

- ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారు
- తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారు
- ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలి



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మిగతా.. 2లో



## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్..

### మంత్రి కోమటిరెడ్డి స్పష్టత

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉంది
- తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం
- ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు

# పశ్చిమాసియా పరిస్థితులు... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చాం

- అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయి
- ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం
- ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. మిగతా.. 2లో

## 'జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ... ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు



2లో

2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యం

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి

గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

# అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

## సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు

- ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలి
- గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదు
- రాయపూడి ఘటనపై సీఎం చంద్రబాబు హైలెవల్ రివ్యూ!
- రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న తరుణంలో, వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. రాయపూడిలోని హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంతంలో మేఘా సంస్థకు చెందిన భారీ ప్లాస్టిక్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... మిగతా.. 2లో



2లో

## ఆర్డీటీ సేవలపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

- (ఆర్డీటీ) సేవలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి
- ఆర్డీటీకి విదేశీ విరాళాల స్వీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి
- పేదల ఇళ్ల నిర్మాణం, నిరుపేద పిల్లల చదువు, ఉపాధి, వైద్యం వంటి రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు వివరించాం
- ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధాని మోదీకి, హోంమంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర ప్రభుత్వ అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు


## మోదీ నిర్ణయాధికారంపై ట్రంప్ కు కూడా అవగాహన ఉంది

### రాహుల్ గాంధీ వ్యంగ్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు

జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయింది

'ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది"



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని, జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయిందని మిగతా.. 2లో

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 24. (లోకల్ గైడ్)మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు . మంగళవారం చలో హైదరాబాద్ వెళ్తున్న మున్సిపల్ కార్మికుల వాహనాల జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పారిశుధ్య పనులు నిర్వహిస్తూ పట్టణాలు పరిశుభ్రంగా చేస్తూ అవార్డులు రావడానికి కృషి చేస్తున్న కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపకుండా చాలీచాలని వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆరోపించారు. జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య లేకపోవడం వలన అదనపు భారాలు పడుతూ అవస్థలు పడుతున్న కార్మికులకు కనీసం పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కూడా నేటికీ అనేక మునిసిపాలిటీలలో అమలు జరగడం లేదని అన్నారు. కొన్ని మున్సిపాలిటీలలో మూడు నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయని జీతాలు లేకుండా పని ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ అనురాధ, యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పందుల లింగయ్య చిక్కుళ్ళ రాములు కాటపల్లి శ్రావణ్ కుమార్ ,జీడిమెట్ల నరసింహ, నక్క సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బస్ లను ఆర్టీసిలకే ఇచ్చి ఆర్టీసిని బలోపేతం చేయాలి.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

డిపోల ముందు ధర్నా



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 24. (లోకల్ గైడ్) విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీ కే ఇచ్చి ఆర్టీసీని బలోపేతం చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి సలీం పిలుపునిచ్చారు.మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దొడ్డి కొమురయ్య భవన్ నుండి ప్రదర్శనగా వెళ్లి నల్లగొండ ఆర్టిసి డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎం.వి.యాక్ట్-2019 మరియు విద్యుత్ బస్ల విధానం వల్ల ఆర్టీసిలు తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ బస్ల వల్ల ఆర్టీసిలు కనుమరుగై, ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు మాత్రమే ఆర్టీసిలో మిగిలే పరిస్థితి వుంటుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ బస్ ల విధానంలో మార్పులు చేసి, విద్యుత్ బస్ ల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్స్ అన్ని ఆర్టీసినే చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసిల ఆదాయానికి ఖర్చుకు మధ్య వున్న వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు రీ-ఎంబర్స్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. విద్యుత్ బస్లు - ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ల విధానంలో మార్పుచేయాలని, జిసిసి పద్ధతినిరద్దు చేసి, ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలి. ఆర్టీసి లే నేరుగా విద్యుత్ ఐస్లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలి. బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆర్టీసి ఐస్ల ఆపరేషన్ ఖర్చుకు, ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలి. విద్యుత్ ఐస్ల బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్షాప్లలో చేయించాలి. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి.,ప్రజల అవసరాల మేరకు బస్ల సంఖ్యను పెంచాలి. పిఎమ్మ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలి. ఆర్టీసి కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్స్ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 25న ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి యువజన కార్మిక మహిళ వివిధ రాజకీయ పార్టీలతో ఆర్టీసీ పరిరక్షణ కోసం ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం లైబ్రరీ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఆర్టీసీ పరిరక్షణ వేదిక ఏర్పాటు చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజయన్ అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి ఎస్కే గులాం రసూల్ అధ్యక్షులు ఏం నరసింహయ్య సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారం రామాలయం కు డిజిటల్ సెన్సార్ డీ జే బాక్స్ వితరణ

-భాగం రూప నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 24 : సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ లో దాతృత్వాన్ని చాటుకున్న మాదారం మాజీ ఎం పీ టీ సీ భాగం రూప నాగేశ్వరరావు . ఎస్ టీ కాలనిలో ఉన్న రామలయానికి పలురకాల కార్యక్రమాలకు ఉపయోగ పడేవిధంగా గ్రామ ప్రజల కోరికమేరకు వెంటనే స్పందించిన మాజీ ఎం పీ టీ సీ 13,000/ వేల రూపాయలు విలువగాల " డిజిటల్ సెన్సార్ డీ జే బాక్స్ " ను వితరణ గా అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా మాదారం గ్రామ ప్రజలు భాగం రూప నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపి , ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉమారాణి నరేష్ కుమార్, గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి ముందు జాగ్రత్త చర్యలు..
## బిఆర్ఎస్ నేతల అరెస్టులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం మంగళవారం జరగనున్న అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మియాపూర్ పోలీసులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ సంఘం అధ్యక్షుడు ముద్దంగుల మల్లేష్ను అరెస్ట్ చేశారు. అదేవిధంగా, పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో మరికొంత మంది నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. వీరిలో జనార్ధన్ గౌడ్, బి.ఎస్.ఎన్ కిరణ్, గంగారాం సంగారెడ్డి ఉన్నారు. పోలీసుల చర్యలు పూర్తిగా ముందస్తు భద్రతా చర్యలలో భాగమని, అసెంబ్లీ పరిసరాలలో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఎటువంటి అనుమతి లేని నిరసన కార్యక్రమాలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ముట్టడి వంటి రాజకీయ కార్యక్రమాల సమయంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సాధారణమే అయినప్పటికీ, ఇది రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా మారుతోంది. ఒకవైపు శాంతిభద్రతల పరిరక్షణ అవసరం ఉండగా, మరోవైపు ప్రజాస్వామ్య హక్కుల పరిమితిపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చర్యలు పరిస్థితులను నియంత్రించడం లో ఎంతవరకు ప్రభావవంతంగా ఉంటాయో వేచి చూడాలి.

## లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వృద్ధుడి మృతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్ఫారమ్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 60 నుండి 65 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి, భిక్షాటన చేసే వ్యక్తిగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, అనారోగ్యం, పోషకాహార లోపం కారణంగా మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఖచ్చితమైన మరణ కారణం పోస్ట్మార్టం నివేదిక అనంతరం వెల్లడికానుంది. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వృద్ధుడిని ఎవరైనా గుర్తిస్తే, దయచేసి చందానగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:8712567229, 8712663186. ఇలాంటి ఘటనలు సమాజంలో నిరాశ్రయుల పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. వృద్ధులు సరైన ఆహారం, వైద్య సహాయం లేక ఇబ్బందులు పడుతూ చివరకు ఇలాంటి దురదృష్టకర పరిస్థితులను ఎదుర్కొంటున్నా రు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నిరాశ్రయుల పట్ల మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజలు కూడా తమ పరిసరాలలో ఉన్న ఇలాంటి వ్యక్తులను గుర్తించి, సహాయం అందించడానికి ముందుకు రావాలి కోరుకున్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి బలమైన మద్దతు..పలువురు నాయకుల చేరిక



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో మసీద్ బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు విజయ్, ప్రకాష్, రవి కుమార్ యాదవ్, వారికి కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పార్టీ సిద్ధాంతాలను విశ్వసించి బీజేపీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. రానున్న రోజులలో పార్టీని మరింత బలపరచడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, సారా రాము, గుండె సాయి ముదిరాజ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళాక్షేత అంతర్జాతీయ సాంస్కృతిక సంస్థ ఉగాది కల వైభవం 2026 కూచిపూడి నృత్య గురువు అవార్డు గెర్వానీ ఎన్ కు ప్రధానం చేశారు.




కుత్బుల్లాపూర్ మార్చి 24 (లోకల్ గైడ్ ప్రతినిధి) పొట్టిశ్రీరాములు.విశ్వవిద్యాలయంలో సాంస్కృతి కళాక్షేత్ర అంతర్జాతీయ సాంస్కృతి సంస్థ ఉగాది కళా వైభవం 2026 అవార్డ్స్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చింతల్ వాస్తవ్యురాలు కూచిపూడి కళా నిలయం సంస్థ ఉగాది కళ వైభవం 2026 మ్యూజికల్ డాన్స్ అండ్ ఫెస్టివల్ శాస్త్రీయ నాట్య గురువు అవార్డు ను సంస్కృతి కళాక్షేత్రము అంతర్జాతీయ సాంస్కృతి సంస్థ వారు ఆమెకు అందజేసి ప్రశంస పత్రము శాలువతో ఘన సత్కారం చేశారు ఈ సందర్భంగా కూచిపూడి నాట్య గురువు గెర్వానీ ఎన్ మాట్లాడుతూ శ్రీ వాణి కూచిపూడి కళానిలయం మా సంస్థలో మా స్టూడెంట్స్ చాలామంది ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అన్నమాచార్య కీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇంకా ఎన్నో ప్రదర్శనలు చేశారు. శ్రీవాణి కూచిపూడి కళ నిలయం చింతల ప్రాంతం నందు ఉందని వారు తెలిపారు. శ్రీ వాణి కూచిపూడి కళా నిలయం స్థాపించి సంవత్సరం అయిందని నేను గత 13 సంవత్సరాలుగా కూచిపూడి నృత్యం గురువుల దగ్గర నేర్చుకున్నానని చిన్ననాటి నుండే దానిమీద ఆసక్తి ఉండి ఏడు సంవత్సరాల ప్రాయంలోనే అందులో ప్రావీణ్యం పొందగలుగుతున్నానని వారు తెలిపారు ఈ వేడుకల్లో సాంస్కృతిక కళాక్షేత్రం అంతర్జాతీయ సంస్కృతి సంస్థ ఉగాది కళా వైభవం 2026 అవార్డ్స్ సన్మానం అందించిన సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతిభావంతులైన. శాస్త్రీయ నృత్య గురువుఆమె ప్రతిభకు & భారతీయ కళ మరియు సంస్కృతికి అందించిన సేవలకు గుర్తింపుగా ఈ ఉగాది కళా వైభవం మార్చి 23,న ఎన్టీఆర్ ఆడిటోరియం, నాంపల్లి, హైదరాబాద్లో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలోదర్శకుడుఎన్. నిర్మల జ్యోతి వ్యవస్థాపకురాలు, అవార్డు సన్మాన గ్రహీతలకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు




## రవాణా శాఖ - మోటార్ వాహనాలు వేలం నోటీసులు జారీ- రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్ ఫోర్ట్ కమీషనర్ పి. సదానంద.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లాలోని ఆర్టీసీ డిపోలో ఉన్న (పార్కింగ్ చేసిన ) వాహనాల యజమానులు ఈ నెల 27వ తేదీ లోపు తమ వాహనాల కోసం సంబంధిత శాఖల కార్యాలయాల్లో సంప్రదించి వాహనాలను తీసుకెళ్లాలని రవాణా శాఖ డిప్యుటీ ట్రాన్స్ ఫోర్ట్ కమీషనర్ పి. సదానంద ఓ ప్రకటనలో వెల్లడించారు. నిర్ణయించిన తేదీలోపు యజమానులు తీసుకెళ్ళని వాహనాలను బహిరంగ వేలాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. . దీనికి సంబంధించిన వేలం నోటీసును అన్ని వార్తాపత్రికలలో ప్రకటనలు జారీ చేశామన్నారు. ఆర్ టి సి డిపోల్లో పెద్ద సంఖ్యలో వాహనాలు సుదీర్ఘకాలంగా ఉండటం వల్ల పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. అందుకోసం జాబితాలో పేర్కొన్న వాహనాల రిజిస్టర్డ్ యజమానులు/ స్వాధీనంలో ఉన్న వ్యక్తులు లేదా ఫైనాన్సియర్లు, సంబంధిత అధికారి నుంచి 27-03-2026 లోపు లేదా అంతకంటే ముందుగా వాహన విడుదల ఉత్తర్వులను (=వశ్రీమ్ఘంవ వాతీసవతీ) పొందవలసిందిగా తెలియజేస్తున్నాము. అలా చేయని పక్షంలో జాప్తు చేయబడిన జాబితాలోని వాహనాలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బహిరంగ వేలంలో విక్రయించబడతాయని సూచించారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : డీ ఎస్పీ నర్సింగ్ రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ ,మార్చి 24 : దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సింది నేటితరం విద్యార్థులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీమ్ స్పెషల్ డీఎస్పీ కే నర్సింగ్ రావు అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డ్రగ్స్ నివారణపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు తమ శక్తిని క్రీడలు, విద్య ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ,ఈగల్ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నూనావత్ సాగర్, ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, తాసీల్దార్ రమేష్, ఎంపీడీఓ శ్రీనివారావు, ఎంఈఓ జయరాజు, ఎస్ఐ గోపి, కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ తదితరులు పాల్గొన్నారు.

## నారి శక్తి 2026 అవార్డు పొందిన రమ్య కొండపాక




కుత్బుల్లాపూర్ మార్చి 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో సాంస్కృతిక కళాక్షేత్ర ఇంటర్నేషనల్ కల్చర్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో రమ్య కొండపాక కు నారీ శక్తి 2026 అవార్డుతో పాటు శాలువాతో ప్రశంస పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. రమ్య కొండపాక సీఈఓ ఆఫ్ వెంకటేశ్వర వైభవం శ్రీ వెంకటేశ్వర వైభవం తర్వాత నిర్వహించే అన్ని వైదిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో కీలకమైనటువంటి నిర్ణయాలు దానికి సంబంధించినటువంటి అన్ని కూడా తనే చూసుకుంటుంది. సనాతన ధర్మాన్ని కాపాడే ప్రక్రియలో భాగంగా ధర్మాన్ని రక్షించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం. అందరినీ చైతన్యవంతులను చేసే మన ధర్మాన్ని కాపాడుకోవాలని చాటి చెప్పడం. ఎన్నో రకాల సేవలు ఎన్నో రకాల గుర్తింపును గుర్తింపును పొందినందుకు వారికి సాంస్కృతిక కళాక్షేత్ర ఇంటర్నేషనల్ కల్చర్ ఆర్గనైజేషన్ వారు ఉగాది కళ వైభవం 2026 పేరిట వారికి మెమొంటో ప్రశంసా పత్రంఅందజేశారు ఈ సందర్భంగా రమ్య కొండపాక మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం నాలో నూతన ఉత్సాహం వచ్చిందని చాలా సంతోషంగా ఉందని నా బాధ్యత మరీ పెంచిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లోకేశ్వరన్ దర్శకుడు,ఎన్. నిర్మల జ్యోతి వ్యవస్థాపకరాలు, అవార్డు పొందిన వారికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు కొండపాక వెంకటాచార్యులు వారి సతీమణికి శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషంగా ఉందని వారు తెలిపారు

## సిద్ధిపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్పై ఉక్కుపాదం

19 మందికి రూ1.93 లక్షల జరిమానా




సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి24:సిద్ధిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 19 మందిని గుర్తించి పట్టుకున్నారు. ట్రాఫిక్ సీఐ కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది.పట్టుబడిన వారిని మార్చి 24, 2026న సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ కాంతారావు గారి ముందు హాజరుపరచగా, విచారణ అనంతరం మొత్తం రూ.1,93,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికి కలిపి రూ.10,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతడ

## సోమరేపేట గ్రామస్తులు వృధాపుర్వాంగా కాల్ చారు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి :ఈరోజు హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారిని కలిసిన సోమారంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామానికి చెందిన పలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారి దృష్టికి తీసుకువచ్చారు. షబ్బీర్ అలీ గారు గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు చెప్పటం జరిగింది.

## తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ చిక్కుడు ప్రభాకర్ కు మద్దతుగా ప్రచారం జోరందుకుంది

-చిక్కుడు ప్రభాకర్ కు ఓటు వేయాలని పిలుపునిచ్చిన

-ప్రముఖ అడ్వకేట్లు సుధగాని హరి శంకర్ గౌడ్ చలకాని యాదవ్






హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సీనియర్ అడ్వకేట్ చిక్కుడు ప్రభాకర్ కు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , ప్రముఖ అడ్వకేట్ సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని, ప్రభాకర్ కు తన పూర్తి మద్దతును ప్రకటించారు. న్యాయవాదుల సంక్షేమం, అసోసియేషన్ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఈ ఎన్నికలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని, చిక్కుడు ప్రభాకర్ గెలుపును కాంక్షిస్తూ మద్దతు తెలిపారు. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో అభ్యర్థులకు న్యాయవాదుల మద్దతు కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నాయకులు, న్యాయవాదులు కలిసి ప్రచారం చేయడం ప్రభాకర్ విజయావకాశాలను మరింత బలపరుస్తుందని భావిస్తున్నారు. విస్తృత స్థాయిలో జరుగుతున్న ప్రచారం, న్యాయవాదుల మద్దతుతో చిక్కుడు ప్రభాకర్ విజయం సాధించే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుధ గాని హరి శంకర్ గౌడ్ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు పథకాల మీద అవగాహన అవసరం -
# చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్



నారాయణపేట మార్చి 24( లోకల్ గైడ్):ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని నారాయణపేట పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ .కే.లక్ష్మీపతి గౌడ్ అన్నారు .మంగళవారం నారాయణపేట మండలం అమిరెడ్డిపల్లి లో మంగళ వారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వామహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం గురించి వివరించారు.అక్షరాస్యత చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకా ర్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదనితెలిపారు.నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపర చుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదిం పులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, వినియోగ దారుల హక్కుల రక్షణ అవగాహన, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన కల్పించారు, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలనీ, అమలు వంటివి జిల్లా లీగల్ సర్వీ సెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహేష్, గ్రామా సర్పంచ్ లక్ష్మీ, సురేందర్ నాయక్ హెడ్ కానిస్టేబుల్ , మరియు గ్రామా ప్రజలు, వార్డు మెంబెర్స్ , ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి షీ టీమ్ పోలీసులు



నారాయణపేట మార్చి 24( లోకల్ గైడ్):విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట షి టీం పోలీసు అవగాహన కల్పించారు.మంగళవారంజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రం లోని దయానంద విద్యా మందిర్ పాఠశాలలో షీ టీం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం పోలీ సు బాలరాజు, చేనప్ప లు మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు తమ భద్రతపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలకు కళాశాలకు వచ్చిపోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల, కాలేజీ, ప్రజా ప్రదేశాల్లో ఎవరైనా అనుమా నాస్పదంగా ప్రవర్తించినట్లయితే వెంటనే సమీప పోలీసులకు లేదా షీ టీంకు నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.సైబర్ నేరాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అనవసరంగా పంచుకోవద్దని సూచించారు. అపరిచితుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, మెసేజ్‌ల విషయంలో జాగ్ర త్తగా ఉండాలని తెలిపారు.అలాగే, ఈవ్ టీజింగ్, వేధిం పులు, బాల్య వివాహాలు, చైల్డ్ అబ్యూస్ వంటి అంశా లపై చట్టపరమైన చర్యలను వివరించి, ఇలాంటి సంఘట నలు ఎదురైనప్పుడు భయ పడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యా ర్థులకు ధైర్యం ఇచ్చారు.విద్యార్థులకు అందుబాటులో ఉన్న అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్) గురించి వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఈ నంబర్లను సంప్ర దించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన, తమ హక్కులు, బాధ్యతల గురించి స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్య క్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుని గా గోకుల్ రామారావు ఎన్నిక పట్ల సంబరాలు



నారాయణపేట మార్చి 24( లోకల్ గైడ్):రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గాయకుల్ రామారావు ఎన్నిక కావడం పట్ల నారాయణపేట జిల్లా కోర్టులో మంగళవారం న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా న్యాయవాదులకు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్ స్వీట్లు పంపిణీ చేశారు. స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నిన్నటి చివరి ఘట్టంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా సీని యర్ న్యాయవాది హైకోర్టు అడ్వకే ట్ గోకుల్ రామారావు తో పాటు టి హనుమంత్ రెడ్డి, ధన్వాడ మధుసూదన్ రావు, చలకాని వెంకట్ యాదవ్ స్టేట్ బార్ కౌన్సిల్ కు ఎన్నుకో బడినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్గౌడ్ ,శివరాజ్ , ప్రభాకర్ దామోదర్ గౌడ్ కురుమన్న గౌడ్ నరసింహు లు యాదవ్ ,కే నరసింహు లు, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఫార్మా సెజ్‌లకు ప్రాధాన్యం



ఖమ్మం (లోకల్ గైడ్ ) దేశంలో 15 ఎస్ఈజెడ్‌లు..అందులో రెండు తెలంగాణలోనే న్యూ ఢిల్లీదేశంలో ఔషధ రంగ అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్ఈజెడ్‌లు/సెజ్‌లు) కీలకంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.తెలంగాణకు రెండు ఫార్మా సెజ్‌లుదేశవ్యాప్తంగా ప్రస్తుతం 15 ఫార్మా ఎస్ఈజెడ్‌లు నోటిఫై అయ్యాయని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధికి ఇవి కీలకంగా మారుతున్నాయి. ఈ సెజ్‌లలో మొత్తం 56 ఔషధ యూనిట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అదనంగా దేశంలోని ఇతర ఎస్ఈజెడ్‌లలో ఫార్మా, బయోటెక్ రంగాలకు చెందిన 116 యూనిట్లు పనిచేస్తున్నాయి.పోలెపల్లి, లింగోజిగూడెం సెజ్‌లు కీలకంమహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో 101.17 హెక్టార్లలో ఫార్మా ఫార్ములేషన్ ఎస్ఈజెడ్ 2007లో ఏర్పాటు చేశారు. ఇందులో 14 యూనిట్లు పనిచేస్తున్నాయి.అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలో డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో 50.946 హెక్టార్లలో మరో ఫార్మా సెజ్ 2019లో నోటిఫై అయింది. ఇందులో ఒక యూనిట్ కార్యకలాపాలు కొనసాగిస్తోంది.ప్రైవేటు పెట్టుబడులతో ఎస్ఈజెడ్‌ల ఏర్పాటుఎస్ఈజెడ్ చట్టం-2005, నిబంధనలు-2006 ప్రకారం ఈ సెజ్‌లు ప్రధానంగా ప్రైవేటు పెట్టుబడుల ఆధారంగా ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వ్యక్తులు కూడా ఎస్ఈజెడ్‌లను స్థాపించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు బోర్డ్ ఆఫ్ అప్రూవల్ ప్రతిపాదనలను పరిశీలిస్తుందని వివరించారు.

# ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం( లోకల్ గైడ్)వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ఖమ్మం,ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ప్లానింగ్, మిషన్ భగీరథ, ఎన్పీడీసీఎల్, ఎస్సీ అభివృద్ధి శాఖ, మొదలగు వివిధ శాఖల పరిధిలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ నిధుల వినియోగంపై చర్చించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి




ఎస్సీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి శాఖ పరిధిలో షెడ్యూల్ కులాల లబ్ధిదారు లకు ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో సాగు ఆధునీకరణ, ఇతర అభివృద్ధి పథకాలు ఎస్సీ రైతులకు అమలు చేయడంలో కొంత వెనుకబడి ఉన్నామని, రాబోయే సంవత్సరంలో మరింత మెరుగ్గా ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ విభాగంలో ఆయిల్ పామ్, మైక్రో ఇరిగేషన్ పథకాలలో ఎస్సీలకు కేటాయించిన లబ్ధిదారులు 20 శాతం కూడా చేరుకోకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఆరోగ్య లక్ష్మీ స్కీంను మరింత మెరుగ్గా అమలు చేసి పూర్తి స్థాయిలో నిధులు వినియోగించాలని అన్నారు. ప్రతి శాఖకు విడుదల చేసే నిధులలో ఎస్సి లకు, ఎస్టీలకు తప్పనిసరిగా ఖర్చు చేయాలని అన్నారు. ఎస్సి అభివృద్ధి నిధుల వినియోగంపై రిపోర్ట్ పకడ్బందీగా తయారు చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఆర్డీవో కె. శ్రీరామ్, పిడి హౌసింగ్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పోలీస్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణం, పాత సెంటర్ ఎంపీపీస్ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ సంబరాలు పాల్గొన్న....

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్




సత్తుపల్లి:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్యారంగంలోనూ ఉన్నత చదువులు అందించడమే



కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దక్కుతుంది అని తెలియజేశారు, రాగమయి దయానంద్ .. సత్తుపల్లి నియోజకవర్గంలో మేము గెలిచిన నాటనుండి ఎమ్మెల్యే రాగమయి , నేను ( దయానంద్ ప్రతి హాస్టల్లో, పాఠశాలలో సందర్శించి ఉన్నత విద్య అందించటానికి ఎంతో కృషి చేశాను... సత్తుపల్లి నియోజకవర్గం లో మా ఆశయానికి అనుగుణంగా మాకు సహకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన... డాక్టర్ మట్టా దయానంద్, ఎంపీపీస్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు 2026 మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించిన..డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈఓ రాజేశ్వరరావు,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్ మానస రాము, నసీమ షరీఫ్, హకీం, జగన్నాధం శ్రీను, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# బెస్ట్ డిస్ట్రిక్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను అందుకున్న చీమలపాడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం




ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్ , మార్చి 24 : వంద రోజుల 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రచారంలో భాగంగా క్షయవ్యాధి నిర్ధారణ (చీూూు ౹వర్‌అఅస్త్ర)లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను ఖమ్మం జిల్లా నుండి 'బెస్ట్ డిస్ట్రిక్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను చీమలపాడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఎంఎల్‌హెచ్‌పీ గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపోగు కళ్యాణి అందుకుంది. జిల్లా కేంద్రంలోని డిటిసి కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుమాధవ్, జిల్లా టీబీ నివారణ అధికారి సుబ్బారావు చేతుల మీదుగా ఆమెకు అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కళ్యాణిని మండల వైద్యాధికారులు సురేశ్, శ్రేష్ఠ సాఫల్య, రత్న మనోహర్, హెల్త్ సూపర్‌వైజర్లు, తోటి సిబ్బంది అభినందించారు.

# వైరా నియోజకవర్గ కేంద్రంలో గిరిజన భవన్‌ను వెంటనే పూర్తి చేయాలి

మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్ నాయక్,కార్యదర్శి బానోత్ బన్సీలాల్ నాయక్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 24 : వైరా నియోజకవర్గ కేంద్రంలో దాదాపు 10 సంవత్సరాల క్రితం మంజూరైన గిరిజన భవన్ ఇప్పటికీ పూర్తి కాకపోవడం తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల కమిటీ అధ్యక్షుడు అజ్మీర శోభన్ నాయక్ , కార్యదర్శి బానోత్ బన్సీలాల్ నాయక్ అన్నారు . గిరిజనుల అభివృద్ధి , సామాజిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉండాల్సిన గిరిజన భవన్ నిర్మాణం నిర్లక్ష్యానికి గురై మధ్యలోనే నిలిచిపోవడం బాధాకరమని వారు అన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన నిధులు కేటాయించి గిరిజన భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో గిరిజన భవన్ అసంపూర్తిగా ఉండటాన్ని నిరసిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ . గిరిజన సంఘం ఆధ్వర్యంలో 25న వైరా గిరిజన భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సోదరులు, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు .

# ప్రభుత్వ బడుల విద్యార్థుల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా విద్యా బోధన సాగాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : ప్రభుత్వ బడుల్లో, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలనే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అన్ని శ్రద్ధగా వినాలని పేర్కొన్నారు. వేసవికాలం వల్ల మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో ఎండ అధికంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.



భోజనశాల లేదన్న విషయం విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ భోజనశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులందరికీ ప్రతిరోజు శుచి శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూసుకోవాలని వివరించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన పరీక్షలు, ఇంకా మిగిలి ఉన్న పరీక్షల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలపై ఎటువంటి భయం అవసరం లేదని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులతో బోర్డుపై గణితం లెక్కలను చేయించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం నాణ్యవంతంగా ఉందని ప్రశంసించారు. మిగతా పనినంతటిని త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలన్నారు. ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, సర్పంచ్ సాయన్న, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో బీఆర్ఎస్వీ నేతల హౌస్ అరెస్టులు

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పిలుపు ఇవ్వబడిన నేపథ్యంలో, పోలీసులు ముందస్తు చర్యగా పలువురు బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాలా హరీష్ రావుని మియాపూర్ పోలీస్ సిబ్బంది ఆయన నివాసంలోనే హౌస్ అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడి పిలుపుతో రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని భావించిన పోలీసులు, చట్టం, శాంతి భద్రతలను కాపాడటానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలు చేపట్టే ఆందోళనలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉండటంతో ముందస్తు నిర్బంధాలు చేపట్టడం సాధారణంగా జరుగుతున్న విధానమే. ఇక బీఆర్ఎస్ వర్గాలు మాత్రం ఈ హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలుగా పేర్కొంటూ, శాంతియుత నిరసనలకు అడ్డంకులు సృష్టించడం సరైంది కాదని అభిప్రాయ పడుతున్నాయి. మరోవైపు పోలీసులు మాత్రం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యత కలిగినవే. ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం శాంతి భద్రతల పరిరక్షణ పై దృష్టి పెట్టడం సహజం. అయితే ప్రతిపక్ష నాయకుల హౌస్ అరెస్టులు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతాయి. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

94 గ్రామాలలో వంద రోజుల పాటు ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం

ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి- 24:లోకల్ గైడ్ :టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. టీవీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్



కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు.ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ, కార్పోరేషన్, పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు. 94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీనీ నిరోధించవచ్చని అన్నారు.టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఇంటింటికీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. టీబీ వ్యాధిపట్ల ఎటువంటి భయాందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, దీనిని మనం నివారించవచ్చని, వ్యాధి వ్యాప్తి చెందినప్పటికి సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని అన్నారు.టీబీ వ్యాధి వ్యాప్తి చెందితే వెంటనే చికిత్స అందించాలని, బయటకు చెప్పకుండా ఆలస్యం చేస్తే పరిస్థితి ఆందోళనకర పరిస్థితికి చేరుకుంటుందని అన్నారు. పోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు. టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. లిఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ టీబీ వ్యాధికి ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని, టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 24.(లోకల్ గైడ్). ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి. జిల్లా ఎస్పీనల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెండు రోజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించి,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న మరియు నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఎస్సి, ఎస్టీ పిసిఆర్, అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహణ

కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి- 24, లోకల్ గైడ్ :జిల్లాలో ఎస్సి, ఎస్టీ ప్రివెన్షన్ అఫ్ అట్రాసిటీ (పిఓఏ), పౌర హక్కుల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ -పిసిఆర్) యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా



స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ సేవ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు దృష్ట్యా అందులో ఉన్న నిరాశ్రయులకు, అనాధలకు గుర్తింపు పత్రాలు ఆధార్, ఇతరత్రా లభించేలా నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని, పింఛన్ల జారీ, అవుట్సోర్సింగ్ ఉద్యోగం, పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం, ఖమ్మం నగరం కార్పోరేషన్ 60వ డివిజన్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, సభ్యులు జె. దాస్ మహారాజ్, అన్నం శ్రీనివాసరావు, ఎం. అంజయ్య, జీవి. భద్రయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నా

## థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కు అధికారుల స్థల పరిశీలన



నారాయణపేట మార్చి 24:లోకల్ గైడ్ :మక్తల్ లో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి జెన్కో అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. మక్తల్ లో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలించా ల్సిందిగా గత కాబినెట్ సమావేశం లో తీసుకున్న నిర్ణయం మేరకు అధికా రులు దీనిలో భాగంగా జెన్కో అధికారులు మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండ ల ప్రాంతం లో పర్యటించి ప్లాంట్ ఏర్పాటు పై సాధ్యా సాధ్యాలను పరిశీలించారు.మక్తల్‌లో కొత్తగా ఏర్పాటు చేయనున్న థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. 2030 నాటి విద్యుత్ అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. తెలంగాణ ప్రభు త్వం కొత్తగా ప్రకటించిన థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులలో మక్తల్ కూడా ఒకటి. భవిష్య త్తు విద్యుత్ అవసరాల కోసం, ముఖ్యంగా 2030 నాటి 6 వేల మెగావాట్ల డిమాండ్ అంచనాతో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం పరిశీ లిస్తోంది.ఈ స్థల పరిశీలనలో జెన్కో ఎస్. ఈ రామకృష్ణా రెడ్డి, ఈ.ఈ నవీన్, ఏ డి ఈ గంగారామ్, మంత్రి శ్రీహరి వ్యక్తిగత కార్యదర్శి వినోద్ కుమార్,కృష్ణా మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ, మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, సర్పంచ్ నగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబులేష్,బీరప్ప గౌడ, నాగేశ్వరరావు,కట్టా సురేష్ గుప్తా, గోవర్ధన్ తది తరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం.



తల్లాడ:లోకల్ గైడ్ :తల్లాడ మండల కేంద్రంలో సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సభ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. టి యు సి ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్. రాజు గురు. సుకుదేవ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. తెల్లవాడు పోయి నల్లవాడు రావడం స్వసంత్రం కాదని బానిస బతుకులు పోవాలని ప్రతి మనిషి స్వేచ్ఛగా జీవించే సమ సమాజం రావాలని కోరుకున్న వ్యక్తి అతి చిన్న వయసులోనే ఉరికాంబాని పూలమాలగా సేకరించి తాడిత పీడిత ప్రజల కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ బాటలోనే మనమంతా పయనించాలని. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా నరేష్ రామారావు అప్పారావు కృష్ణయ్య శీను నరసరావు గాంధీ చందు నాగులు తదితరులు పాల్గొన్నారు

## నాట్య గురువు శ్రీమతి గోపు శోభా రాణి కౌస్తుభం కూచిపూడి ఆర్ట్ అకాడమీ వారికి ఉగాది పురస్కార అవార్డు ప్రధానం చేశారు.




కుత్బుల్లాపూర్ మార్చి 24 ( లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్ర భారతి మెయిన్ హాల్లో జర్నలిస్ట్ లైన్ డాక్టర్ కె.వి.రమణరావు గ్లోబల్ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు భారత్ వరల్డ్ రికార్డ్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు శ్రీరామనవమి సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో కౌస్తుభం కూచిపూడి ఆర్ట్ అకాడమీ విద్యార్థులుచేసిన నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది తెలుగు నూతన సంవత్సర ఉగాది శ్రీరామనవి సెలబ్రేషన్ సందర్భంగా శోభరాణి గోపు ఆమెకు ఉగాది పురస్కార అవార్డుతో ప్రశంస పత్రం మెమొంటో శాలువాతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌస్తుభం ఆర్ట్ అకాడమీఅనేది కేవలం ఒక నృత్య పాఠశాల మాత్రమే కాదు, అది సంప్రదాయం, శిష్టాచారం, భక్తి, సంస్కారం కలిసిన ఒక పవిత్ర ఆలయం.గురు శ్రీమతి శోభా గోపు గారి ప్రేరణాత్మక మార్గదర్శకత్వంలో ప్రతి విద్యార్థి కేవలం కూచిపూడి నృత్యాన్ని మాత్రమే కాదు, విలువలను, సంస్కృతిని, గౌరవాన్ని, అంకితభావాన్ని కూడా నేర్చుకుంటున్నారు.కౌస్తుభం అకాడమీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసే నిబద్ధతకు, గురుభక్తికి, సాధనకు ప్రతిరూపం. వారి ప్రతి ప్రదర్శనలో శ్రమ, శ్రద్ధ, క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తాయి. వారు అడుగడుగునా అభివృద్ధి చెందుతూ, మన భారతీయ సాంప్రదాయ నృత్య వారసత్వాన్ని గౌరవంగా ముందుకు తీసుకెళ్తున్నారు.గురువు గొప్పదనం ఆమె అంకితభావంలో ఉంటుంది, శిష్యుల గొప్పదనం వారి వినయం, క్రమశిక్షణ, సాధనలో ఉంటుంది.ఈ గురు-శిష్య బంధంతో కౌస్తుభం అకాడమీ ఒక అమూల్యమైన రత్నంలా ప్రకాశిస్తోంది.ఈ అకాడమీ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇంకా ఎన్నో విజయ క్షణాలను సొంతం చేసుకోవాలని హృదయపూర్వక ఆశీస్సులు.మీ మీద గర్వంగా ఉంది, మీ విద్యార్థుల మీద గర్వంగా ఉంది, కౌస్తుభం అకాడమీ మీద ఎంతో గర్వంగా ఉందినాట్య గురువుశ్రీమతి గోపు శోభా రాణి కౌస్తుభం కూచిపూడి ఆర్ట్ అకాడమీ అచంచలమైన అంకితభావానికి మరియు మా సంస్థపై మీరు చూపిన గణనీయమైన ప్రభావానికి ధన్యవాదాలు. ఉగాది మరియు శ్రీరామ నవమి పండుగల సందర్భంగా ఉగాది వేడుకలకు మద్దతుగా మీరు చూపిన కృషి మరియు అభిరుచిని మేము ఎంతగానో అభినందిస్తున్నాము. నిర్వాహకులు శ్రీమతి గోపు శోభారాణి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలు సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు గురువుగారైన శ్రీమతి గోపు శోభారాణి కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి కార్యక్రమం జరగటం మా పిల్లల్లో నూతన ఉత్తేజము వస్తుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు



## నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా పెన్షనర్ల బకాయిలను వెంటనే ఇవ్వాలి

టాప్ రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి.



మిర్యాలగూడ మార్చి 24 ( లోకల్ గైడ్ తెలంగాణ ) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్న వ్యాలీ డేషన్ ఆక్ట్ కు వ్యతిరేకిస్తూ బుధవారంనాడు ఇందిరాపార్క్ వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని టాప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం నాడు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై కక్ష సాధింపు గా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెన్షనర్లకు ఇచ్చే పెన్షన్ రెండు భాగాలుగా విభజించిందని 2025 వరకు పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఒక విధానం 2026 లో విరమణ చేసిన ఉద్యోగులకు మరొక విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఇది పెన్షనర్ల జీవితాలతో చెలగాటమని ఆయన అన్నారు. ఈ విధానం నాగా ర జడ్జిమెంట్కు వ్యతిరేకమని ఆ జడ్జిమెంట్ లో పెన్షన్ అనేది ఉద్యోగ విరమణ చేసిన వారి హ క్కని పేర్కొన్నట్టు గుర్తు చేశారు. గతంలో సిపిఎస్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకే వర్తించేదని అటుపమట దేశంలోని అన్ని రాష్ట్రాలలో దాన్ని అమలు చేశారని కనుక పార్లమెంటులో ప్రవేశపెట్టావాలనుకుంటున్న పెన్షన్ విధానాలను అమలు చేస్తారని అందుకే తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సిపిఎస్ ను నాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2024 నుండి అమలు చేసిందని వారు తెలిపారు.ఈ పెన్షన్ల సాధన కొరకు ఎన్సిసిపిఏ అదే విధంగా సివిల్ పే అసోసియేషన్ రెండు ఆర్గనైజేషన్లు న్యాయపోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా తలపెట్టామని ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు. సి పి సి ని అమలు చేయాలని అది అమలు అయ్యేంతవరకు ఫిట్మెంట్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2024 లో పదవి విరమణ చెందినవారికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం చెప్పినట్లుగా బకాయిలను ప్రతినెల 700 కోట్లు కాకుండా 1000 కోట్లు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు పెంచాలని అన్నారు. 2600 మంది పెన్షనర్లు హైకోర్టుకు తమ బకాయిల కొరకు వెళ్లారని అలాంటి వారికి ఏప్రిల్ 9వ తేదీ వరకు బకాయిలు చెల్లించాలని హైకోర్టు దుర్వాసన తీర్పులిచ్చిందని దానికి రాష్ట్ర ఆర్థిక శాఖ సెక్రెటరీ అంగీకరించినట్టు తెలిపారు. పెండింగ్ లోనున్న ఐదు డిఏలను పిఆర్సిని వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈహెచ్ఎస్ పథకంలో గురుకులాల్లో పని చేస్తున్న లైబ్రరీలో పనిచేస్తున్న వారికి సంస్థలలో పనిచేస్తున్న వారికి వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో టాప్రా నాయకులు జగదీష్ చంద్ర శ్యాంసుందర్ అబ్దుల్ ఖాదర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాతి రాజగోపురం నిర్మాణానికి భక్తుల భాగస్వామ్యం కోరిన స్వామి



భద్రాద్రి జిల్లా, దుమ్ముగూడెం లోకల్ గైడ్ :దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో శ్రీ శివ నాగరాజు స్వామి స్థాపించిన శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం "చిన్న అరుణాచలం" దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలో ఒకటిగా ఎదుగుతోంది. ఈ ఆలయం నిత్యం శివనామస్మరణతో మారుమ్రోగుతూ, అనేక మంది భక్తులను ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ భారీ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఆలయంలో భక్తులకు నిత్యం అన్నదానం నిర్వహిస్తూ శ్రీ శివ నాగరాజు స్వామి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆలయ విశిష్టతను మరింత పెంచాలనే లక్ష్యంతో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఐదు అంతస్తుల రాతి రాజగోపురం నిర్మాణానికి స్వామి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం చర్ల మండలం లక్ష్మీ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని జాంబవంతుడి గుట్టలపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాతి రాజగోపురం నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో ఊరు ఊరు తిరిగి బిక్షాటన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ తమవంతు సహాయం అందించి ఈ పుణ్యకార్యంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పూజారి మడకం దేవ, కార్యదర్శి మడకం చందు, కోశాధికారి బీరబోయిన శంకర్, ఉపాధ్యక్షులు బీరబోయిన శేఖర్, వేములపల్లి ప్రవీణ్ కుమార్, మహిళా సభ్యులు బీరబోయిన రాణి, తోలె లక్ష్మీ, కొర్స లక్ష్మి, కొర్స వైష్ణవి, మడకం విజయలక్ష్మి, పూనెం లక్ష్మీ, నక్కా మహాలక్ష్మి, మడకం మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీ లకు న్యాయవాదుల పాలాభిషేకం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 24. ( లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయడం హర్షణీయమని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నాంపల్లి నరసింహ అన్నారు.అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు వద్ద సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా న్యాయవాదులు ఈ చట్టం అమలు కోసం పోరాడుతున్నారని అన్నారు .ఎట్టకేలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి ఈ చట్టం అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రజల పక్షాన న్యాయం కోసం పనిచేసే న్యాయవాదులకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుంద ని తెలిపారు .ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ఎండి అఫ్రోజ్ ఖాన్, న్యాయవాదులు నేతి రఘుపతి, నాంపల్లి భాగ్య, సత్తయ్య, నాగిరెడ్డి, ప్రసన్న, లెనిన్ బాబు,శంకరయ్య, దుర్గాప్రసాద్,ఆవుల ప్రేమ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్ ఆమోదం హర్షణీయం.

- ఎన్నాళ్ల నుంచో ఉన్న డిమాండ్ నెరవేర్పు.

- భయం లేకుండా విధులు నిర్వహించేలా కొత్త చట్టం.

- ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన లీగల్ సెల్ న్యాయవాది జిలాని.



లోకల్ గైడ్/తాండూర్: తెలంగాణ అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్లు ఆమోదం హర్షనీయమని కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాది జిలాని పేర్కొన్నారు. ఎన్నేళ్ల నుంచో ఎదురుచూస్తున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లును రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ బిల్లు ద్వారా విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు, అవమానకర ప్రవర్తన వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన శిక్షలు అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. న్యాయవాదులు భయభ్రాంతులకు లోనవకుండా తమ విధులు నిర్వహించేందుకు ఈ చట్టం సహాయపడనుంది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఈ బిల్లు కీలక పాత్ర పోషించనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాది జిలాని మాట్లాడుతూ... న్యాయవాదులపై జరుగుతున్న దాడులను కట్టడి చేసేందుకు న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ఈ బిల్లు ఎంతో సహాయపడుతుందని అన్నారు. గతంలో న్యాయవాది వామనరావు దంపతుల హత్య యావత్తు తెలంగాణ న్యాయవాద వృత్తిని తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందడం అర్హనీయమని అన్నారు.ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,అబీబ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ బిజెపి శ్రేణుల అసెంబ్లీ ముట్టడి

- కాంగ్రెస్ పాలనా వైఫల్యాలకు నిరసనగా అసెంబ్లీ ముట్టడి

- నలువైపుల నుంచి దూసుకొచ్చి అసెంబ్లీ గేట్ తాకిన నిరసనలు

వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు గారి పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని బిజెపి శ్రేణులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ రెండో గేటు ఎక్కే ప్రయత్నం చేశారు...అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ... బిజెపి శ్రేణుల నిరసనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసాయి. గెరిల్లా వ్యూహాన్ని అమలు చేసిన బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, నలువైపుల నుంచి దూసుకొచ్చి అసెంబ్లీ ముట్టడికి యత్నించారు.... పాలనలో ఘోర వైఫల్యం చెందిన రేవంత్ సర్కార్ను రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా దించుతామని బిజెపి మహిళా నాయకులు ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పారు

## ఆత్మ రక్షణ పట్ల షీ టీం బాలికలకు అవగాహన..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ పట్టణంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో జిల్లా ఎస్పి నితిక పంత్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ పట్టణంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో మంగళవారం షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హసన్,షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్సై భిక్కులాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు విద్యార్థులు తమ భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే పరిణామాలు,అధికంగా మొబైల్ ఉపయోగించడం వల్ల చదువుపై ప్రభావం,ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వ్యక్తిగత శుభ్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళు స్వప్న,రజని,వరలక్ష్మి,దినేష్ విద్యార్థులతో ముచ్చటిస్తు వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చి,ఆత్మరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.బాలికలు ధైర్యంగా తమ సమస్యలను బయటపెట్టాలని,షీ టీమ్ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని తెలిపారు.

## కా రేపల్లి మండలానికి 24 హైమాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు

-సీ ఎస్ ఆర్ నిధులు మంజూరు

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 24 : కారేపల్లి మండలం కేంద్రానికి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ ) సహకారంతో 24 హైమాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు . కారేపల్లి గ్రామ రహదార్లకు కొత్త కాంతులు వస్తున్న తరుణంలో కారేపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో మారో మైలు రాయిని దాటినట్లే అంటున్నా గ్రామ ప్రజలు.ఈ లైట్స్ కు ప్రత్యేక చొరవతో సీ ఎస్ ఆర్ నిధుల ద్వారా సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేసినందుకు గాను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సర్పంచ్ టోనీ , గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం చిత్రపటం ఎదుట ఘనంగా నివాళ్లు ఆర్పిస్తున్న ఐద్వా నేతలు

-మహిళలను మభ్యపుచ్చుతున్న రాష్ట్రప్రభుత్వం

-నిధులు కేటాయించకుండా లక్షాధికారులను ఎలా చేస్తారు - ఐద్వా



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 24 : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మభ్యపుచ్చుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి లు విమర్శించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనరల్ బాడీ సమావేశం మూడు అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి లు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే మహిళలు లక్ష అధికారులను చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుందన్నారు. అధికారంలోకి వచ్చాకా ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు రూ.2500, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని, మహిళ స్వయం సంఘాల ద్వారా స్వయం ఉపాధి కల్పించి రూ.లక్షాధికారులుగా చేస్తామన్నసీఎం రేవంత్ రెడ్డి హామీని అమలు చేయడం మరిచారన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మహిళలను రూ. లక్ష అధికారులను చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతంలో పనులు దొరకక పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులలో షరతులు విధించడంతో వ్యవసాయ రంగంలో పనులు దొరకక ఉపాధీ పనులు చేయక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ యుద్ధం తో గ్యాస్, ఆయిల్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ధరల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల హామీల అమలుకు మహిళా స్వయం ఉపాధికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఉసిరికాయలపల్లి నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు ముత్తబోయిన లింగమ్మ, తేజావత్ ప్రమీల, సహాయ కార్యదర్శి మూడు అరుణ, ఉపాధ్యక్షులుగా దాసరి మంగమ్మ, కోశాధికారిగా బానోత్ సరోజిని, కమిటీ సభ్యులుగా పచ్చిపాల రాజమ్మ, దాసరి అరుణ, తొట్టి సుశీల, మారుతి కంసల్య, పసుపునుటి మహాలక్ష్మి, లింగమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## కరాటే లో జాతీయస్థాయికి ఎదగాలి సర్పంచ్ బాసు నాయక్

ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలి ఎల్లారం శేఖర్ రెడ్డి

చింతగట్టు తండా కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్ మరియు బెల్ట్ సర్టిఫికెట్ అందజేత



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతగట్టు తండా కు చెందిన కరాటే విద్యార్థులు ఇటీవలే జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించి పలువురి అభినందనలు పొందారు. కరాటే సీనియర్ మాస్టర్ పీరు నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు తమ యొక్క కరాటే విన్యాసాలను మెరుగుపరుచుకునే వివిధ కేటగిరిలో బెల్టులను పొందడం జరిగింది. షాద్నగర్ రామకృష్ణ థియేటర్లో జరిగిన ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థులు రాజేష్ రఘు శర్మిల అంకిత మీనాక్షి సుహాసిని హారిక రష్మిక చరణ్ దీక్షిత్ అక్షయ సింధు కరాటే బెల్ట్ తో పాటు సర్టిఫికెట్లను అందుకున్నారు. వీరిని సిద్దాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని మరియు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని మాస్టర్ పీరు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. మరియు యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ కరాటే గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్ అభినందించారు.



## క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 24 (లోకల్ గైడ్)ప్రపంచ క్షయ దినం మార్చ్ 24 సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై న డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ రహిత జిల్లా కోసం ప్రజలు భాగస్వామ్యం తో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు ఈసందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ వందరోజుల కార్యక్రమం ను అయన ప్రారంభించాడు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ ఏ ఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రాహుల్, డాక్టర్ దీప వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ రవి ప్రసాద్ చందం పేట సర్పంచ్ మహ్మద్ సాదిక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రాజేష్ , జిల్లా క్షయ నివారణ కార్యక్రమం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.జిల్లా లో క్షయ నిర్మూలన కార్యక్రమం లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అవార్డు లు, ప్రశంస పత్రాలు అందించారు.

## ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు

జిల్లా అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 24. (లోకల్ గైడ్) ప్రకృతి సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా అదనప కలెక్టర్ వై అశోక్ రెడ్డి అన్నారు.“ ఇన్నో యాత్ర “ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన విద్యార్థులు,స్టార్టప్ ర్లతో మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నో యాత్ర ద్వారా నూతన ఆలోచనలు ప్రోత్సహించేందుకు వివిధ జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం,స్టార్టప్ అవకాశాలు మరియు స్వయం ఉపాధిపై మార్గం నిర్దేశం అతుందని తెలిపారు. నల్గొండ జిల్లా జిల్లాలో నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించిన తర్వాత నీటిపారుదల శాతం పెరిగి వ్యవసాయం ఎక్కువగా ఆధారపడి జీవించారని తదుపరి హరితహారం ద్వారా వరి ఆధునిక వంగడాలు జిల్లాలో ఎక్కువ ఉపయోగించడం జరుగుతుందని ప్రస్తుతం ఆసియా ఖండంలోనే నల్గొండ జిల్లా నుంచి అత్యధిక బియ్యం సరఫరా చేయబడటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయంలో వాడుతున్న రసాయనాల వల్ల భూసారం దెబ్బ తినటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయం నుండి రసాయనలను తొలగించి జీవ రసాయనాలను ఉపయోగించి రైతులకు ప్రకృతి తో మమైకమయ్యే చిరు, తృణ, వాణిజ్య పంటలు లాంటి ఆధునిక వ్యవసాయం చేసేలా యువత సృజనాత్మక ఆలోచనలను అందించాలని కోరారు. రైతులు పండించే పంటలను ఎక్కువ రోజులు నిల్వ ఉండెలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో పాటు, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెటింగ్ అవకాశాలపై యువత నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని సూచించారు.తదుపరి సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అంజలిపురం గ్రామానికి చెందిన స్టార్టపర్ అశోక్ రూపొందించిన ఎనిమిది రకాల టూల్స్ రైతులకు ఎంతగానో ఉప యోగపడుతున్నాయని ఇప్పటికే మూడు వేల మంది రైతులు వాటిని ఉపయోగిస్తున్నారని చదువులో మధ్యలో ఆగిపోయి వ్యవసాయంలో యాంత్రికరణ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఉపయోగపడే యంత్రాలను రూపొందిస్తున్నామని, అట్టి యంత్రాలపై అమెరికాలో ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, హర్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీ ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ శాఖలకు సంబంధించి రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు చేకూర్చే వాటిపై యువత శ్రద్ధ పెట్టి నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ డి ఎం దుర్గారావు,ఇనోయాత్ర నిర్వాహకులు యాని, ఇనోయాత్ర విద్యార్థులు స్టార్టపర్లు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు

-ప్రజాసేవలో ముందున్న నాయకుడు, యువ నాయకుడిగా

-మిరియాల ప్రీతం సేవలను ప్రశంసించిన ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సామాజిక సేవకులు మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు చందానగర్లోని ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని, భోజన కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. “ప్రజా సేవలో ముందున్న నాయకుడు“ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మిరియాల రాఘవరావు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కులమతాలకు అతీతంగా సేవలందిస్తూ ప్రజల మనసులను గెలుచుకున్న వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సేవా భావంతో ముందుండే ఆయనకు మరెన్నో జన్మదినాలు జరగాలని ఆకాంక్షించారు. “యువ నాయకుడిగా మిరియాల ప్రీతం సేవలు ప్రశంసనీయం“ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మిరియాల ప్రీతంని పలువురు అభినందించారు. యువ నాయకుడిగా ఆయన చూపుతున్న చొరవ, ప్రజల పట్ల అభిమానం, సేవా తపన అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ హాజరై మిరియాల రాఘవరావు సేవలను కొనియాడారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, సోన్దాస్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచుల అధ్యక్షుడు రామ్మోహన్, రఘునందన్ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలి

రాజ్యాంగం అంజన్న గట్టు అశోక్



కుత్బుల్లాపూర్ మార్చి 24 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ పై గత 25 రోజుల నుండి తెలంగాణ 33 జిల్లాలలో తిరుగుతూ 30 జిల్లాలల్లో సంపూర్ణంగా ప్రజలను చైతన్య పరుస్తూ ఆయా జిల్లా మెజిస్ట్రేట్ అయినటువంటి కలెక్టర్ గారికి మెమొరండాలు ఇచ్చుకుంటూ ఆ మెమొరండం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి చేరేటట్లుగా రిక్వెస్ట్ చేయడం జరిగింది ప్రతి కలెక్టర్ కూడా మా మనవిని ఆలకించి వినతి పత్రాలు తీసుకోవడం జరిగింది ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల ప్రజలను మార్త రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సులు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటూ 30 ఒకటో జిల్లా అయినా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో ఈరోజు కలెక్టర్ గారికి మెమొరం ఇచ్చి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేసుకుంటూ ఈ రథయాత్ర కొనసాగింది ఈ కార్యక్రమంలో జై భీమ్ మహాసేన మనోహక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు రాజ్యాంగం అంజన్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్ గారు మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏ ఎస్తేరు రాణి గారు సలహాదారులు అలెగ్జాండర్ ప్రభు గారు బాలస్వామి గారు బ్రాహ్మ మరియు ఎల్లన్న గారు పాల్గొని మేడ్చల్ జిల్లా రథయాత్ర కార్యక్రమం అన్ని జయప్రదం చేయడం జరిగింది

# వెంటనే వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

ఫోరం అధ్యక్షులు ఎరికల నారాయణ



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మర్చి 24: పరిష్కార వేదికలో సమస్యలు విన్నవించుకున్న పలు గ్రామాల సర్పంచులు విని యాగ దారులు టి.ఎస్.ఎన్.పీ.డి.సి.ఎల్ పరిధిలో గల నిజామాబాద్, కామారెడ్డి హాలో , జిల్లాల పరిధిలో హెచ్.టి. మరియు ఎల్.టి. వినియోగదారులకాలం చెల్లిన



స్టాక్ నిల్వ చేసిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.మండలంలోని అన్ని గోదాములను, కిరాణా షాపులను ఫుడ్ సేఫ్టీ అధికారులతో తనిఖీ చేయించాలి.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఒక పక్క సామాన్యుల ఆరోగ్యం హరిస్తుంటే, మరోపక్క అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొనకపోతే అశ్వారావుపేట ప్రజల ఆరోగ్యానికి గ్యారంటీ లేనట్లేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఈ నెల 28 న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలి.

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.




నిర్మల్ : లోకల్ గైడ్ : ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని ఆమె కోరారు. లిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు.న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానమవి, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# అత్తాపూర్ సర్కిల్ పరిధిలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం




రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): పరిసరాల పరిశుభ్రత కోసం జిహెచ్ఎంసి అధికారులు చేపట్టే కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. మంగళవారం ప్రజా పాలన -పట్టణ ప్రణాళికలో భాగంగా అత్తాపూర్, మల్లయ్య టవర్స్, హైదర్ గూడ , ఎర్రబోడ, సులేమాన్ నగర్, శాస్త్రి పురం, కాటేదాన్, మైలార్దేవ్ పల్లి తదితర బస్తీలు, కాలనీల్లో పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది బ్యానర్లు పట్టుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిత్యం చెత్త సేకరించి ఆటోలకు ఎవరైతే చెట్లను వేయటం




లేదో వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. నిత్యం చెత్త సేకరించి ఆటోలు తమ బస్తీలు కాలనీల్లోకి వస్తున్నాయని, ప్రజలు ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలు రోడ్ల పక్కన చెత్త వేయరాదని సూచించారు. ప్రతి కుటుంబం తమ బాధ్యతగా ఇంట్లోని చెత్తను చెత్త సేకరించే ( ఎస్.ఏ.టి ) ఆటోలకు మాత్రమే అందించాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాల కోసం కృషి చేయడం ఇదీ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో (డీ ఈ ఈ త ఎస్‌డబ్ల్యూఎం), తిరుపతి, ఏఈ అశీష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..

ఖమ్మం: లోకల్ గైడ్:డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయం : పోలీస్ కమిషనర్డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్దాల నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమం ముదిగొండ మండలం మేడేపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంచి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కి బానిసలూ కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఫ్యాషన్ గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టి కేంద్రీకరించాలని, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గంజాయి, గ్రామాల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే 1908 లేదా పోలీస్ వారికి తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి, నార్కోటిక్ ఏసీపీ సోమనాధం, ఎస్సై సంతోష్,సామినేని వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు, చెరుకుపల్లి జగన్నాథం సర్పంచ్ మేడిపల్లి, తోట వెంకటేశ్వర్లు సర్పంచ్ కట్టుకూరు, కందుల బాలచందర్ వెంకటాపురం సర్పంచ్, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి- 24:లోకల్ గైడ్ :ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరీస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునకోల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని, డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు. డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు. పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని, ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సిగరెట్, మద్యం, గంజాయి డ్రగ్స్ సేవకం వల్ల మన ఆరోగ్యం పాడవుతుందని మేయర్ తెలిపారు. స్కూల్ స్థాయి నుంచి చాక్లెట్ల రూపంలో గంజాయి అలవాటు చేసేందుకు కొందరు దుర్మార్గులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మేయర్ సూచించారు. యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని, డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారిందని, డ్రగ్స్ నివారణకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల మన ఆరోగ్యం కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని, దేశ భవిష్యత్తు యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విద్యా శాఖ సీఎంఓ ప్రవీణ్ కుమార్,అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో గంగన్నగూడ గ్రామం సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ విక్రమ్ రెడ్డి

లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు: ఎన్ఆర్ఈ జీవిస్ నిధులతో గంగన్నగూడ గ్రామంలో సిసి రోడ్ నిర్మాణం పనులు చేయడం గ్రామ అభివృద్ధికి ప్రజల సౌకర్యార్థం ఎంతగానో మేలు జరుగుతుందని సర్పంచ్ విక్రమ్ రెడ్డి తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి గ్రామస్థుల సహకారంతో మరింతగా గ్రామాన్ని అభివృద్ధి యే లక్ష్యంగా పనులు చేస్తామని తెలిపారు. మునుముందు గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఉత్తమ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది ప్రతి వాడకు సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం పరిశుభ్రత పచ్చదనం చేపట్టే దిశగా కార్యక్రమాలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టెం దామోదర్ రెడ్డి , ఉపసర్పంచ్ పల్లె హనుమంత్, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి జంగయ్య గౌడ్, కృష్ణా రెడ్డి, కృష్ణయ్య, లాలయ్య, ఉపేంద్ర, రాజేందర్ రెడ్డి, నర్సింలు,రామస్వామి, శ్రీను, ప్రవీణ్ రెడ్డి, మాధవ రెడ్డి,మల్లేష్, చెన్నయా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ కోసం సామాన్యుడి గోస!

- ఉదయం నుంచి గ్యాస్ ఏజెన్సీల మందు క్యూ లైన్లు.
- రోజువారి పనులు వదిలేసి క్యూలైన్లో ప్రజలు.
- సకాలంలో గ్యాస్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులు.
- గ్యాస్ సమస్యను తీర్చాలని వినియోగదారుల వినతి.
- పెద్దేముల్లో గ్యాస్ కోసం బారులు తీరిన ప్రజలు.



లోకల్ గైడ్/ తాండూర్: గత 15 రోజుల నుంచిగ్యాస్ సిలిండర్ కోసం రోజువారి పనులు వదిలి సామాన్యులు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి హరిగోస పడుతున్నారు.మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి ఎండలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్యాస్ కోసం ఫోన్లో గ్యాస్ బుకింగ్ చేస్తే 24 గంటల తర్వాత ఓటిపి రావడం, కొన్ని సందర్భాల్లో ఓటీపీ వస్తలేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ ఓటిపి వచ్చిన సరిపడ స్టాక్ లేకపోవడంతో దినమంతా ఎండలో నిలబడి తీవ్ర అవస్తలు పడుతున్నామంటూ వాపోతున్నారు.ఒక పక్క అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగానే గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా కనిపిస్తోందనీ స్పష్టమౌతుంది. ఏదేమైనా సిలిండర్ పొందడానికి సామాన్యులు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోంది. కొందరైతే ఉదయం నుంచే గ్యాస్ ఏజెన్సీ ముందు నిలబడి నిర్వాహకుల కోసం ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతోందనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొన్నిసార్లు సాయంత్రం వరకూ ఎదురు చూసినా సిలిండర్ దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. రోజువారీ పనులు వదిలేసి క్యూ లో నిలబడటం వల్ల ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు గ్యాస్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంట గ్యాస్ లేకపోవడంతో కుటుంబాల నిర్వహణ కష్టతరమైందని కట్టెల పోయి, బొగ్గు వంటివి ఉపయోగించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని గ్యాస్ వినియోదారులు కోరుతున్నారు.

# దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక నిఘా.

- 3 నెలల్లో చోరికి గురైన మొత్తం సొత్తు రూ.5 లక్షలు.
- 7 కేసుల్లో నేరస్తుల నుంచి రికవరీ చేసిన సొమ్ము రూ.1.83 లక్షలు
- తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య.
- తాండూరు సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ డిఎస్పి కార్యాలయంలో దొంగతనాల నియంత్రణపై సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం తాండూరు సబ్ డివిజన్ లో ఇటీవల నమోదైన దొంగతనాల కేసులకు సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ...ఈ ఏడాది జనవరి నుండి నిన్నటి వరకు నమోదైన కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం 12 దొంగతనం కేసులు నమోదు కాగా... అందులో పగటిపూట దొంగతనం 2, రాత్రి వేళల్లో జరిగినవి 03, పశువుల దొంగతనాలు 02,దృష్టి మళ్లించి దొంగతనాలు 01, సాదారణ దొంగతనాలు 04 నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే దొంగతనానికి గురైన మొత్తం సొత్తు విలువ రూ.5 లక్షలు కాగా, అందులో 7 కేసులకు సంబంధించిన నేరస్తులను గుర్తించి, వారి నుంచి రూ. 1.83లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగింది అని తెలిపారు. మిగిలిన కేసులకు సంబంధించిన నిందితులను త్వరలోనే పట్టుకొని, చోరీకి గురైన మిగతా సొత్తును స్వాధీనం చేసుకునేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.ఈ మేరకు క్షేత్రస్థాయి పోలీసు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశామని వివరించారు.కాగా సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాలను అరికట్టడానికి బ్ల్యూ కొల్ట్స్, పెట్రో కార్స్, ఐడి పార్టీ ని మరియు బీట్ డ్యూటీల ద్వారా పోలీస్ అధికారులు నిరంతరం పగలు,రాత్రి పోలీసు పెట్రోలింగ్ విధులు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా రాత్రి సమయాలలో దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఒక నైట్ చెకింగ్ అధికారిని , సబ్ డివిజన్ చెకింగ్ అధికారులను కూడా నియమించి ఎప్పటికప్పుడు గస్తీ అధికారులను పర్యవేక్షించడం జరుగుతుంది అని స్పష్టీకరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలి - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు బాధ్యతతయుతంగా చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్ లతో కలిసి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10 థీమ్ లతో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల వారీగా పారిశుధ్యం పనులు, విద్యుత్ కు సంబంధించిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులు పూర్తి చేయాలని, కార్యాలయాల పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ పూర్తి చేయాలని, ఏ ఒక్క శాఖలో కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో ఉండకుండా పరిష్కరించాలని సూచించారు. మంజూరైన పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వాటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఫైల్ లు క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్లక్ష్య వైఖరితో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా పని చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతగా నిర్వహించి విజయవంతగా పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ప్రతి శాఖ ఈ-ఆఫీస్ నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఏ ఒక్క చోట కూడా త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. పైపు లీకేజులు లేకుండా చూడాలని, ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపించాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతం, జడ్పీ సి ఈ ఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, సిపిఓ సౌమ్య, పిడి డీఆర్డీఏ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు రామారావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషురామ్, కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా ఘర్షణలు చర్చల ద్వారా శాంతి నెలకొల్పాలి : మోడీ

న్యూఢిల్లీ : పశ్చిమాసియా ఘర్షణలు వాణిజ్యానికి, ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో గల్ఫ్‌లోని లక్షలాది మంది భారతీయుల భద్రత నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా శాంతి, సంభాషణలను ప్రోత్సహించేందుకు ఐక్యంగా గళం విప్పాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. పశ్చిమాసియా పరిస్థితులపై నేడు ప్రధాని మోడీ రాజ్యసభలో మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో యుద్ధం మొదలై.. మూడు వారాలు దాటింది. ఈ యుద్ధం వల్ల తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడింది. భారతదేశానికి కూడా ఈ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. యుద్ధం మన వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల సాధారణ సరఫరాకు అంతరాయమేర్పడింది అని అన్నారు. కాగా, సుమారు కోటిమంది గల్ఫ్ దేశాలలో నివసిస్తూ పనిచేస్తున్నారు. వారి ప్రాణాలకు జీవనోపాధికి భద్రత కల్పించడం భారత్‌కి ఆందోళన కలిగించే విషయం. హార్మోజ్‌లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన నౌలు చిక్కుకుపోయాయి. వాటిల్లో పెద్ద సంఖ్యలో భారతీయ నౌకలు, సిబ్బంది ఉండడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభ నుండి శాంతి, సంప్రదింపుల కోసం ఐక్య స్వరం యావత్ ప్రపంచానికి వినిపించడం ఆవశ్యకం. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి నేను పశ్చిమాసియాలోని చాలా దేశాల అధినేతలతో రెండు విడతలుగా ఫోన్ సంభాషణలు జరిపాను. మేము అన్ని గల్ఫ్ దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాము. అలాగే ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాతో కూడా సంబంధాలు కొనసాగిస్తున్నాము అని అన్నారు. పశ్చిమాసియా సంఘర్షణల సమయంలో భారతదేశం తన పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటివరకు ఇరాన్ నుండి వెయ్యిమందికి పైగా భారత్‌కు సురక్షితంగా తిరిగి వచ్చారు. వీరిలో 700 మంది మెడిసిన్ విద్యార్థులున్నారు. మొత్తంగా 3,75,000 మందికిపైగా భారతీయులు స్వదేశానికి వచ్చారు అని మోడీ అన్నారు. యుద్ధ పరిస్థితుల్లో కూడా దేశ నౌకల్ని సురక్షితంగా తెచ్చేందుకే భారత్ ప్రయత్నిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత్ చర్చల ద్వారా పరిష్కారాన్ని ఎంచుకుంది అని మోడీ చెప్పారు.

# అక్కడ నుంచే విజయ్ ఎన్నికల ప్రచారం?

చెన్నై: ఎన్నికల పనులను పర్యవేక్షించడం కోసం చెన్నైలోని పెరంబూర్ ప్రాంతంలో తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ఓ బంగ్లాను కొనుగోలు చేసినట్లు సమాచారం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే విడతలో జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే కూటమి, నామ్ తమిళర్ కట్చి, తమిళగ వెట్రి కళగం మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. ఇప్పటికే పుదుచ్చేరి అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినప్పటికీ, తమిళనాడు అభ్యర్థుల జాబితాను ఇంకా విడుదల చేయలేదు. అయితే, చెన్నైలోని పెరంబూర్ నియోజకవర్గం నుంచి విజయ్ స్వయంగా పోటీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే, పెరంబూర్ పరిధిలోని కొడుంగయ్యూర్ సమీపంలోని కన్నదాసన్ నగర్‌లో విజయ్ ఓ బంగ్లాను సొంతంగా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార సమయంలో ఈ బంగ్లాలోనే ఉండి పనులు పర్యవేక్షించాలని విజయ్ భావిస్తున్నారని.. రేపు ఉదయం(బుధవారం) ఈ బంగ్లాలో పూజా కార్యక్రమాలు జరగనున్నాయని సమాచారం. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, ఈ నెల 30 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతోంది. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## అగ్ని ప్రమాద బాధితులకు బిఆర్ఎస్ నాయకుల భరోసా



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే చాలు మేమున్నాం అంటూ ముందు వరుసలో ఉంటారు బిఆర్ఎస్ నాయకులు అని మరోసారి నిరూపితమైంది. అశ్వారావుపేట మండలం కొత్త నారవారిగూడెంలో ఆదివారం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కిన్నెర శ్రీను, కిన్నెర అర్జున అనే సోదరుల కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు స్వయంగా కలిసి అండగా నిలిచారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు సామాన్లు పూర్తిగా దగ్ధమై, నిరాశ్రయులైన వారిని చూసి ధైర్యం చెప్పారు. అలాగే కేవలం పరామర్శకే పరిమితం కాకుండా, ఆ కుటుంబాలు తక్షణమే కోలుకోవాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన బియ్యం, నిత్యావసర సరుకులు మరియు వంట సామాగ్రి, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతారని, బాధితులకు ప్రభుత్వం నుండి కూడా తగిన సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్లిష్ట సమయంలో తమను ఆదుకోవడానికి తక్షణమే స్పందించిన బిఆర్ఎస్ నాయకులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల నాయకులు జూపల్లి రమణారావు, కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్యా ప్రసాద్, మోటూరి మోహన్, నారంవారి గూడెం సర్పంచ్ మనుగొండ నాగమణి, మాజీ సర్పంచ్ మనుగొండ వెంకట నాగ ముత్యం, వేదాంతపురం మాజీ సర్పంచ్ సోయం ప్రసాద్, లగడపాటి మల్లికార్జున రావు, ముక్కయ్య, గోపిన బుచ్చిబాబు, నారం పోతురాజు, సీతారాం సింగ్, నారం మన్మథరావు, వేముల. కొర్రాజులు, నారం చిన్న వెంకయ్య, నారం మల్లయ్య, గోపిన కృష్ణయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కాదు - మన సర్కార్ వైద్యమే మేలు!

## వైద్య సిబ్బంది నమ్మకం, ప్రభుత్వ సేవలకు నిలువెత్తు నిదర్శనం!

### తమ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందుతున్న డాక్టర్లు, సిబ్బంది!



అశ్వారావుపేట లోకల్ గైడ్ :సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులకో, వైద్య సిబ్బందికో అనారోగ్యం చేస్తే వెంటనే కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీయడం చూస్తుంటాం. హెల్త్ కార్డులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యాలు ఉన్నాయన్న ధీమాతో ప్రైవేట్ వైద్యానికే మొగ్గు చూపుతారు. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం సీన్ రివర్స్ అయింది. మేము ఇచ్చే వైద్యంపై మాకే నమ్మకం ఉంది అంటూ ఇక్కడి వైద్య సిబ్బంది తాము పనిచేసే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందుతూ ప్రజల్లో సరికొత్త విశ్వాసాన్ని నింపుతున్నారు. జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ఇప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలందిస్తున్నాయి. కేవలం సామాన్యులే కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేసే నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ల నుండి స్పెషలిస్ట్ డాక్టర్ల వరకు అందరూ ప్రభుత్వ చికిత్సకే జై కొడుతున్నారు. ముఖ్యంగా ప్రసవాల విషయంలో మహిళా సిబ్బంది తీసుకుంటున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి: నర్సింగ్ ఆఫీసర్ తగరం గణేష్ తన భార్యకు ఇక్కడే సుఖప్రసవం చేయించి ప్రభుత్వ వైద్యంపై ఉన్న మక్కువను చాటుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో పదుల సంఖ్యలో సిబ్బంది ప్రసవాలతో పాటు కంటి, ఎముకల మరియు గర్భసంచి ఆపరేషన్లు కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగడం విశేషం. దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేసేకన్నా, సొంత ఊరిలో, తెలిసిన సిబ్బంది మధ్య నాణ్యమైన వైద్యం అందడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది తీసుకున్న ఈ నిర్ణయం ప్రభుత్వ ఆసుపత్రులపై సామాన్య ప్రజలకున్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేస్తోందని చెప్పవచ్చు.

# హైదరాబాద్‌లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

### అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు ఏప్రిల్ మొదటివారంలో మరో సమావేశం



లోకల్ గైడ్ : హైదరాబాద్, మార్చి రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం ఈరోజు హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో జరిగింది. ఈ సమావేశానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్ ప్రియాంక కో-చైర్‌పర్సన్‌గా పాల్గొన్నారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో



ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ తదుపరి సమావేశాన్ని వచ్చే నెల ఏప్రిల్ మొదటి వారంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతామని తెలిపారు. జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. ఈ సమావేశంలో సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ సహా ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాజా!




ఈసారి ఏప్రిల్ అధిక ఉష్ణోగ్రతలతోపాటు ఎన్నికల వేడిని కూడా చవిచూడబోతోంది. నాలుగు రాష్ట్రాలు-- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాంలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కూడా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఆదివారం ప్రకటించింది. బెంగాల్‌లో రెండు దఫాలుగా ఏప్రిల్ 23, 29ల్లో పోలింగ్ జరగనుండగా, మిగిలినచోట్ల 9న ఒకే దఫాతో ముగుస్తుంది. అన్నింటి ఫలితాలూ మే 4న వెలువడతాయి. 2006 నుంచి చూస్తే వేలంపాట మాదిరి అయిదు నుంచి ఎనిమిది దఫాలుగా పోలింగ్ సాగిన చరిత్రగల బెంగాల్‌లో ఈసారి కేవలం రెండు దఫాలతో సరిపెట్టారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ జరిపి 60.06 లక్షల మంది ఓటర్లను త్రిశంకు స్వర్గంలో ఉంచిన ఈసీ... ఆ విషయం తేలకుండానే బెంగాల్ ఎన్నికలు నిర్వహించబోతోంది. ఆ విషయంలో వచ్చిన ఫిర్యాదులను హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో ఏర్పడే అప్పిలేట్ ట్రిబ్యునళ్లు పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే 705 మంది ఆ పనిలో ఉన్నారు. రోజుకు లక్ష ఫిర్యాదుల్ని పరిష్కరిస్తున్నారు. అలా చూసుకుంటే నామినేషన్ల ఘట్టం ముగిసే ఏప్రిల్ 9 నాటికి 39 లక్షలమంది వినతులు పరిష్కారమవుతాయి. వారిలో ఎందరికి ఓటేసే భాగ్యం దక్కుతుందోగానీ... ఎటూ తేలకుండా 20 లక్షల మందికిపైగా మిగిలిపోతారు. ఎందుకంటే, ప్రజాప్రాతినిధ్య చట్టం 23(3) ప్రకారం నామినేషన్ల గడువు ముగిశాక ఎన్నికల జాబితా మారకూడదు. అధికారంలో ఉండగా ఏం చేసినా, ఎన్నికల సీజన్ వచ్చేసరికి వాగ్దానాలు వరదలై పారటం మనకు రివాజైంది. అధికారంలో ఉన్న వెసులుబాటు ఉపయోగించుకుని ఏదో పథకం పేరిట మహిళా ఓటర్ల ఖాతాలకు డబ్బు పంపిణీ సంప్రదాయం నిరుడు నవంబర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్ ఎన్డీయే కూటమి మొదలెట్టింది. దానికింద 75 లక్షల మంది మహిళలకు రూ.10,000 చొప్పున పంపిణీ అయ్యాయి. దీనికి మలి దశ కూడా ఉంటుందని చెప్పడం మరింత లాభించింది. మహిళలంతా ఎన్డీయేకు నీరాజనాలు పట్టారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ఆ బాటలోనే 1.31 కోట్లమంది మహిళల ఖాతాలకు రూ. 5,000 చొప్పున గత నెలలో బదిలీ చేశారు. ఇవిగాక రాబోయే రోజుల్లో పార్టీలు విడుదల చేయబోయే మేనిఫెస్టోల నిండా ఎటూ ఉచితాల మోత మోగుతుంది. ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల్లో ఒక్క అస్సాంలో తప్ప మరెక్కడా బీజేపీ అధికారంలో లేదు. పుదుచ్చేరిలో మాత్రం ప్రాంతీయ పక్షం ఎన్నార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని అధికార కూటమిలో భాగస్వామిగా ఉంది. ఓట్ల శాతం క్రమేపీ పెరుగుతూ వస్తున్న బెంగాల్‌లో ఈసారి నిర్ణయాత్మక పాత్ర పోషించగలమని ఆ పార్టీ విశ్వసిస్తోంది. కానీ వచ్చిన ఏ అవకాశాన్నయినా అంత తేలిగ్గా వదలని తృణమూల్ అధినేత, సీఎం మమతా బెనర్జీ ముందు ఎవరి ఎత్తుగడలైనా ఫలించటం అంత తేలిక కాదు. సినీ నటుడు విజయ్ కొత్తగా ప్రారంభించిన టీవీకే పార్టీతో పొత్తు ఖరారైతే తమిళనాడు తమ జోలెలో పడుతుందని బీజేపీ ఆశిస్తోంది. మిత్రపక్షం అన్నా డీఎంకేపై పెద్దగా ఆశలేమీ లేవు. స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేను ఢీకొనడం కష్టమే. కేరళలో వరసగా పదేళ్లు సీపీఎం నాయకత్వంలోని ఎల్‌డీఎఫ్ ఏలుబడి సాగింది గనుక అక్కడ కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్‌లో బాగా ఆశలున్నాయి. 2014 నుంచి వరసగా అధికారంలోకొస్తున్న అస్సాంలో బీజేపీ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉంది. 2023 నాటి నియోజకవర్గాల పునర్విభజనతో ముస్లిం ప్రాతినిధ్యం ఉండే స్థానాలు 23కి పడిపోవడం, మొన్నటి బడ్జెట్‌లో మహిళలకూ, యువతకూ ప్రకటించిన రూ. 5,000 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూర్చే పథకాలు ఆ ఆత్మవిశ్వాసానికి మూలం. కాంగ్రెస్ సంస్థాగత బలహీనతలు సరేసరి. ఈ ఎన్నికలు ఈసీ విశ్వసనీయతకు కూడా పరీక్ష. లోక్‌సభలో అభిశంసన తీర్మానం ఎదుర్కొనబోతున్న తరుణంలో ఈసారైనా తటస్థత పాటిస్తుందని అందరూ ఆశిస్తున్న తరుణంలో బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శినీ, హోం కార్యదర్శినీ మార్చింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల విషయంలో వచ్చిన ఫిర్యాదులపై రెండేళ్లు దాటుతున్నా నిమ్మకు నీరెత్తినట్టున్న ఆ సంస్థ వైఖరి ఈ ఎన్నికల విషయంలో మారకపోతే మరిన్ని ఛీత్కారాలు తప్పవు. మొత్తానికి ఏ పార్టీ జాతకం ఏమిటో తెలియడానికి మే నాలుగో తేదీ వరకూ ఆగక తప్పదు.

# డ్రగ్స్ మాఫియా అరాచకం




హైదరాబాద్ శివారులో ఒక పెద్ద ఫాంహౌస్... అక్కడొక ఈత కొలను...దాని పక్కనే ఆశీనులైన బడాబాబులు... ముందున్న టేబుళ్లపై ఖరీదైన మద్యం సీసాలు, మాదక ద్రవ్యాలు... జర్మన్ తయారీ రివాల్వర్‌తో పోలీసులపై కాల్పులు, బెదిరింపులు, వాగ్వాదాలు-- క్రైమ్ కథాచిత్రాన్ని తలదన్నే శనివారం నాటి ఈ దృశ్యం మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయంటే కించిత్తు ఆశ్చర్యం కలుగుతుంది. మొన్న జనవరిలో కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పక్షమైన బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి పట్టుబడితే, తాజాగా ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌తోపాటు మరికొందరు దొరికిన వైనం దీన్ని రుజువు చేస్తోంది. వేయి తలల విషనాగు లాంటి మాదక ద్రవ్య మహమ్మారి ఆనుపానులు రాబట్టడానికి, దాన్ని అంతమొందించటానికి పోలీసులు నానా తంటాలూ పడుతున్నారు. కానీ బడి పిల్లలు మొదలుకొని ఆడ మగ తేడా లేకుండా అందరినీ కాటేస్తున్న ఈ విషనాగు వెనక రాజకీయ పలుకుబడి గల కుటుంబాలున్నాయనీ, కనుకనే దాని అదుపు అసాధ్యమవుతున్నదనీ ఈ పరిణామాలు తెలియజెబుతున్నాయి. ఒకరా ఇద్దరా... తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే నితీశ్ శర్మ, ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిత్ శర్మ వగైరా 11 మంది ఈ డ్రగ్స్ దందాలో దొరికారు. రెండేళ్ల నాడు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో కూటమి నేతల ప్రసంగాలను గుర్తుంచుకుని ఇప్పుడు వెల్లడవుతున్న పరిణామాలతో బేరీజు వేసుకుంటే ఆ నేతల వంచన ఏపాటిదో అర్థమవుతుంది. మాదక ద్రవ్యాలకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందంటూ వారు పెడబొబ్బలు పెట్టారు. 'మేం వస్తే వంద రోజుల్లో అరికడతామ'ంటూ ప్రగల్భాలు పలికారు. కానీ అధికారంలోకొచ్చాక అంతవరకూ సాధించిన విజయాలను గుల్లచేశారు. అది మళ్లీ తలెత్తి విస్తరించటానికి అవకాశమిచ్చారు. అప్పటి దుష్ప్రచారమంతా గెలుపు కోసం మాత్రమే కాదు... మాదక ద్రవ్యాలను అరికట్టడం వల్ల కలుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం కోసమని ఆ కూటమి పీఠం ఎక్కింది మొదలు జరుగుతున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇసుక మాఫియా, మద్యం మాఫియా, డ్రగ్స్ మాఫియా విచ్చలవిడిగా చెలరేగుతున్నాయి. 'గంజాయి వద్దు బ్రో...' అంటూనే మాదక ద్రవ్యాలకు తలుపులు బార్లా తెరిచారు. ఏపీలో మాదక ద్రవ్య చీడను అంతమొందించటానికి గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఆపరేషన్ పరివర్తన్‌ను రెండు దశల్లో విజయవంతంగా అమలు చేసింది. దానికితోడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్)ను ఏర్పాటు చేసింది. ఆంధ్ర--ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లో ఉండే 11,500 ఎకరాల్లోని గంజాయి సాగును ధ్వంసం చేయడంతోపాటు, గిరిజనులు ఇతర పంటల వైపు మళ్లేలా రూ. 500 కోట్లతో ప్రోత్సాహకాలందించింది. విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈ కృషినంతా కూటమి పాలన నీరుగార్చింది. పర్యవసానంగా విద్యాసంస్థల్లో చిల్లరగా... ఫామ్‌హౌస్ పార్టీలకు టోకుగా గంజాయి, కొకైన్, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ వగైరాలు చేరిపోతున్నాయి. ఏడాదికి రూ.5,000 కోట్లు వెనకేసుకోవడమే లక్ష్యంగా సాగుతున్న ఈ దందాకు మూలవిరాట్టులు చంద్రబాబు చుట్టూ ఉండే సీనియర్ నేతల కుటుంబాలవారు కావటంతో ఏపీ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. మాదక ద్రవ్యాల వ్యాప్తిపై వెల్లడవుతున్న గణాంకాలు విస్తుగొలుపుతున్నాయి. నిరుడు దేశవ్యాప్తంగా భద్రతా విభాగాలకు రూ. 25,330 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయి. అంతక్రితంతో పోలిస్తే ఇది 55 శాతం కన్నా అధికం. ఏపీలో వీటికి అలవాటుపడిన వారిలో 10--17 ఏళ్ల మధ్య గలవారి సంఖ్య 3.19 లక్షలు ఉన్నట్టు చెబుతున్నారు. వీటి వెనక డబ్బాశ మాత్రమే కాదు, దాని ఆసరాతో రాజకీయాలను శాసించటం అసలు లక్ష్యం. మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో తెలంగాణ పోలీసులకు అంతో ఇంతో మంచి పేరుంది. కానీ తాజా కేసు తీవ్రత తెలిసి కూడా, నిందితుడిగా ఉండాల్సిన వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చి ఆ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చుకున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వ్యవహరిస్తేనే ఉగ్రవాదాన్ని మించిన ఈ మహమ్మారి దుంపనాశనం సాధ్యం.

# ఇరాన్ ఊబిలో ట్రంప్!



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల దురాక్రమణ యుద్ధం పద్దెనిమిదో రోజుకు చేరుకున్నా ఆ రెండు దేశాలకూ దారీతెన్నూ తోచడం లేదు. మంగళవారం కీలకమైన ఇద్దరు ఇరాన్ నేతలు అలీ లారిజానీ, సులేమానీలనూ, బుధవారం మరో అగ్రశ్రేణి నేత ఇస్మాయిల్ ఖతీబ్‌నూ హతమార్చామని అమెరికా, ఇజ్రాయెల్ ఘనంగా చెప్పుకున్నా ఈ పరిణామాల తక్షణ ప్రభావం పెద్దగా లేదని ఇరాన్ సాగిస్తున్న ప్రతిదాడులే నిరూపిస్తున్నాయి. యుద్ధకాలంలో ఎవరి ఆదేశాల కోసమూ ఎదురుచూడకుండా ఏయే దశల్లో ఎలా స్పందించాలో దేశం నలుమూలలా మోహరించి ఉన్న సైనిక దళాలకు ముందే నిర్దేశించి ఉండటం ఇందుకు కారణం. యుద్ధరంగంలో సాధిస్తున్న విజయాల గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏం చెప్పుకుంటున్నా ఆయనకు ప్రతికూలతలే ఎదురవుతున్నాయని మంగళవారం నాటి రెండు పరిణామాలు చాటుతున్నాయి. హార్మూజ్ జలసంధి విముక్తికి యుద్ధ నౌకలతో, విమానాలతో తరలి రావాలన్న ట్రంప్ పిలుపును నాటో దేశాలు తిరస్కరించాయి. 'మీ యుద్ధంతో మాకేమిటి సంబంధమ'ంటూ ఎదురు ప్రశ్నించాయి. దానికితోడు అమెరికా జాతీయ ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం (ఎన్‌సీటీసీ) చీఫ్ జో కెంట్ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా భద్రతకు ఏమాత్రం ముప్పులేని ఇరాన్‌పై యుద్ధం ప్రకటించటం అనైతికమని ఆయన ప్రకటించారు. జో కెంట్ మొదటి నుంచీ ట్రంప్‌కు గట్టి మద్దతుదారు. 'మాగా' ఉద్యమ సూత్రధారుల్లో ఒకరు. ట్రంప్ చుట్టూ చేరిన పాలనా వ్యవస్థలోని ఇజ్రాయెల్ అనుకూలురు, ప్రధాన మీడియా ఆయన్ను పక్కదోవ పట్టించాయన్నది కెంట్ అభియోగం. ట్రంప్‌ది అమాయకత్వమా, మూర్ఖత్వమా అన్న సంగతలా ఉంచి అమెరికా అధ్యక్షులుగా ఎవరున్నా ఇజ్రాయెల్ మాటే చెల్లుబాటవుతున్నదని చరిత్ర చూస్తే తెలుస్తుంది. అయితే ప్రస్తుత యుద్ధం ఇజ్రాయెల్ కోసమే అయినా రెండు దేశాలూ సమాన స్థాయిలో ఇరాన్‌పై విరుచుకుపడుతున్నాయి. అమెరికా ఇంతవరకూ 7,000 లక్ష్యాలపై విరుచుకుపడగా, ఇజ్రాయెల్ 7,600 దాడులు చేసిందని సోమవారం అమెరికా సెంట్రల్ కమాండ్ లెక్కలు చెబుతున్నాయి. సైనికంగా ఇరాన్‌ను బలహీనపరచటం శక్తిమంతమైన అమెరికాకు పెద్ద కష్టం కాకపోవచ్చు. ఇరాన్ దగ్గరున్న డ్రోన్‌లూ, క్షిపణులూ కాలం గడుస్తున్నకొద్దీ తగ్గిపోవచ్చు. అదే పరిస్థితి కాస్త వెనకో ముందో ఇజ్రాయెల్, అమెరికాలకు కూడా ఎదురవుతుంది. కానీ దీర్ఘకాలం ఈ యుద్ధాన్ని సాగదీయటం ద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థనూ, ఆ తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థనూ కోలుకోలేని విధంగా దెబ్బతీసే శక్తి ఇరాన్‌కుంది. గత నెల 24న జాతినుద్దేశించి ట్రంప్ ప్రసంగించినప్పుడు అందులో ఎక్కడా ఇరాన్ ప్రస్తావన లేదు. ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలు, ద్రవ్యోల్బణం గురించే ఆయన ఏకరువు పెట్టారు. ఇప్పుడు హార్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించటంతో అవి పట్టపగ్గాల్లేకుండా విజృంభిస్తున్నాయి. ముమ్ముందు మరింత ఉగ్రరూపం దాలుస్తాయి. అందుకే ట్రంప్ విజయాలేవీ అమెరికన్లను రంజింప జేయలేక పోతున్నాయి. కనుకనే అందరిపైనా ట్రంప్ ఆగ్రహావేశాలతో రగిలిపోతున్నారు. మాట వినని నాటో మాత్రమే కాదు... నిలదీస్తున్న రిపబ్లికన్లు, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న 'మాగా' ఉద్యమ కారులు ఆయన్ను కుదురుగా ఉండనీయటం లేదు. ఆయన చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలే అందుకు రుజువు. తొలుత బ్రిటన్ సాయాన్ని అర్థించి, ఆ తర్వాత హార్మూజ్ విముక్తికి సహకరించమని నాటోతోపాటు చైనాను కూడా వేడుకుని, వారంతా నిరాకరించాక ఇరాన్‌ను ఒంటరిగానే ఎదుర్కొంటామంటూ ఆర్భాటంగా ప్రకటించడం ఆయన మానసిక స్థితిని వెల్లడిస్తోంది. నాటోను కోరడంలో వింతేమీ లేదు. కానీ ఆర్థిక రంగంలో సవాలుగా మారిన చైనాను అర్థించటం ట్రంప్ బలహీనతను బయటపెడుతోంది. 2003 నాటి ఇరాక్ దురాక్రమణ అమెరికాను ఆర్థికంగా దెబ్బతీస్తే, ఆ మేరకు చైనా లాభపడింది. ఇప్పుడు సైతం చైనా అలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తుండగా, అది సాయ పడుతుందని ట్రంప్ ఎలా అనుకున్నారో అనూహ్యం. మొత్తానికి ఆయన ఇరాన్ అనే ఊబిలో దిగబడ్డారు. దాన్నుంచి బయటపడటం సులభమేం కాదు.

# మైక్రోసాఫ్ట్, ఆపిల్‌కు చెక్‌పెట్టేందుకు.. ఆండ్రాయిడ్ ఓఎస్‌తో పీసీని తీసుకురానున్న గూగుల్..!




ప్రస్తుతం అందరికీ కంప్యూటర్లు అనగానే గుర్తుకు వచ్చేది మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్. స్మార్ట్ ఫోన్ అనగానే గుర్తుకు వచ్చేది ఆండ్రాయిడ్ ఓఎస్. మీరు ఆండ్రాయిడ్ ప్రియులైతే మీకో గుడ్‌న్యూస్. త్వరలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో నడిచే కంప్యూటర్లు రాబోతున్నాయి. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ ఆండ్రాయిడ్ పీసీని అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించింది. అంటే ఇకపై మొబైల్ తరహా ఓఎస్ కంప్యూటర్, ల్యాప్‌టాప్‌ల్లో తీసుకురాబోతుందన్నమాట. వాస్తవానికి ప్రస్తుతం కంప్యూటర్ల ఓఎస్ విషయంలో మైక్రోసాఫ్ట్‌తో పాటు ఆపిల్ మ్యాక్ ఓఎస్ హవా కొనసాగుతున్నది. గూగుల్ క్రోమ్ ఓఎస్ పేరుతో ఆపరేటింగ్ సిస్టమ్‌ను తీసుకువచ్చేందుకు ప్రయత్నించినా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. తాజాగా ఈ రెండు దిగ్గజ సంస్థలకు పోటీ ఇచ్చేందుకు మరోసారి పీసీ ఓఎస్‌పై దృష్టి పెట్టి ఆండ్రాయిడ్ ఓఎస్‌పై పని చేస్తోంది. ఆండ్రాయిడ్, క్రోమ్ ఓఎస్‌లను విలీనం చేయనున్నది. ఈ విషయాన్ని హవాయిలో జరిగిన స్నాప్‌డ్రాగన్ సమ్మిట్‌లో గూగుల్ ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ రెండింటిని విలీనం చేయనున్నారని గతంలోనూ రూమర్స్ వినిపించాయి. క్వాల్కమ్ సీఈవో క్రిస్టియానో అమోన్‌తో సంభాషణల సందర్భంగా గూగుల్ ప్లాట్‌ఫారమ్, డివైజెస్ చీఫ్ రిక్ ఓస్టర్‌లో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. గతంలో తాము పీసీలు, స్మార్ట్‌ఫోన్ల కోసం పూర్తిగా వేర్వేరు వ్యవస్థలను తీసుకువచ్చాయని.. కానీ, రెండింటినీ విలీనం చేసేందుకు ఓ ప్రాజెక్ట్‌ను ప్రారంభించామన్నారు. తమ పీసీ, డెస్క్‌టాప్ కంప్యూటింగ్ సిస్టమ్‌లకు సాధారణమైన సాంకేతిక పునాదిని నిర్మిస్తున్నామని ఓస్టర్‌లో పేర్కొన్నారు. ఇది కొత్త దశ ఏఐని మరింత మెరుగుపరుస్తుందని ఓస్టర్‌లో తెలిపారు. ఏఐ జెమిని మోడల్, గూగుల్ అసిస్టెంట్, పీసీ స్పేస్‌లో మొత్తం డెవలపర్ కమ్యూనిటీని ఉపయోగించుకునే మరొక మార్గమని.. ప్రతి కంప్యూటింగ్ వర్గంలోని ప్రజలకు ఆండ్రాయిడ్ సేవలు అందించగల మరో మార్గమని తాను భావిస్తున్నాన్నారు. క్వాల్కమ్ సీఈవో క్రిస్టియాలో గూగుల్ ప్రాజెక్టును ప్రశంసిస్తూ అద్భుతమని పేర్కొన్నారు. తాను దాన్ని చూశానని.. మొబైల్, పీసీలను విలీనం చేయాలనే కలను నెరవేరుస్తుందన్నారు. గూగుల్ గతంలో క్రోమ్‌ఓఎస్, ఆండ్రాయిడ్‌లను ఒకే ప్లాట్‌ఫామ్‌లోకి విలీనం చేయాలని కోరుకుంటున్నట్లుగా గతంలో ప్రకటించింది. ఈ కొత్త ఆండ్రాయిడ్ పీసీ ప్రాజెక్ట్ ఆ దిశలో ప్రధాన అడుగు కావొచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా.. క్వాల్కమ్ మరో కీలక ప్రకటన చేసింది. త్వరలో కొత్త స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 చిప్‌సెట్‌ను తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిప్‌సెట్ వచ్చే ఏడాది అనేక హై-ఎండ్ ఆండ్రాయిడ్ ఫోన్లలో రానున్నది. షియోమి తన షియోమి 17 సిరీస్‌లో ఈ చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు ధ్రువీకరించింది. వన్ ప్లస్ 15, ఐక్యూ 15, రియల్ మీ 8 ప్రోమవంటి ఇతర డివైజ్‌లు సైతం ఇదే ప్రాసెస్‌తో వచ్చే అవకాశం ఉంది.




# భారతదేశంలోనే కాదు.. ఈ దేశాల్లోనూ వినాయకుడికి ఆలయాలు ఉన్నయ్..!

భారతదేశంలోని అతిపెద్ద పండుగలలో వినాయక చవితి ఒకటి. విజ్ఞానం, విజయం, అదృష్టానికి వినాయకుడు ఆదిదైవం. పనిలో అడ్డంకులను తొలగించి శ్రేయస్సు అందించే దేవుడిగా గణపతిని పూజిస్తారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను దేశ ప్రజలు ఎంతో వైభవంగా, ఉత్సాహంతో, భక్తితో జరుపుకుంటారు. కుల మతం భేదం లేకుండా హిందూవులతో పాటు ముస్లింలు కూడా కలిసిఉండి ఈ పండుగను జరుపుకుంటారు. వినాయక చవితి రోజున దేశంలోని ప్రముఖ గణేష్ ఆలయాలు అంగరంగ వైభవంగా అలంకరించబడతాయి. ఉదాహరణకి ముంబయిలోని సిద్ధివినాయక దేవాలయం, మహారాష్ట్రలోని అష్టవినాయక దేవాలయం, కేరళలోని మయూర్ మహాగణపతి దేవాలయం, గణేష్ టోక్ టెంపుల్ గంగ్‌టక్, తమిళనాడులోని పిల్లయార్ టెంపుల్, ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం గణపయ్య, త్రినేత్ర గణేష్ రణతంబోర్ వంటి ఆలయాలు ప్రసిద్ధి పొందాయి. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా వినాయకుడిని దేవుడిగా పూజిస్తారు.

### పిల్లయార్ టెంపుల్, శ్రీలంక

తమిళంలో వినాయకుడిని పిల్లయార్ అంటారు. శ్రీలంకలో అరియాలై సిద్ధివినాయకర్ దేవాలయం, కటరగామ దేవాలయం ముఖ్యమైనవి. శ్రీలంక భక్తులతో పాటు భారతదేశం నుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తారు.

### సూర్యవినాయక దేవాలయం, నేపాల్

నేపాల్, భారతదేశానికి పక్కనే ఉన్న దేశం. అత్యధిక హిందువులు నివసించే దేశంలో భక్తపూర్ జిల్లా, ఖాట్మండు సరిహద్దులో సూర్యవినాయక దేవాలయం ఉంది. ఇది ఖాట్మండులోయిలోని నాలుగు ప్రసిద్ధ గణేశ దేవాలయాలలో ఒకటి. జలవినాయక గణేష దేవాలయం కూడా ఇక్కడ ప్రాచుర్యం పొందింది.

### సితి వినాయగర్ టెంపుల్, మలేషియా

మలేషియాలోని సెలంగోర్‌లోని పెటాలింగ్ సమీపంలో ఈ ఆలయం ఉంది. పీజే పిళ్లైయార్ దేవాలయం అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా తమిళ ప్రజలు ఎక్కువగా పూజలకు వస్తారు.

### గణేశ దేవాలయం, థాయిలాండ్

ఇక్కడ గణేశుడి విగ్రహాలు చాలానే ఉన్నాయి. హువాయ్ క్వాంగ్ స్క్వేర్‌లోని గణేశ దేవాలయం ప్రముఖమైంది.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేశ విగ్రహం కూడా ఇక్కడ ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు ఈ విగ్రహాన్ని దర్శించేందుకు వస్తారు.



### సెల్వవినాయకర్, నెదర్లాండ్స్

డెన్ హెల్డర్‌లో ఉన్న శ్రీ వరతరాజ సెల్వవినాయకర్ ఆలయం యూరోప్‌లో ప్రసిద్ధి చెందింది. 1991లో శ్రీలంక నుంచి వచ్చిన తమిళులు దీన్ని నిర్మించారు. హిందూయిజం ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేందుకు ఈ ఆలయం సేవలందిస్తోంది.

### బ్రహ్మ వినాయకుడు, మయన్మార్

హిందూ విశ్వాసం ప్రకారం వినాయకుడు మొదటి పూజలందుకునే దేవుడు. కానీ, మయన్మార్‌లో గణేషుడిని బ్రహ్మదేవుడిగా భావిస్తారు. ఈ దేశంలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

### ఇండోనేషియాలో ఆలయాలు..






ఇండోనేషియా ముస్లిం దేశం. ముస్లిం దేశమైనప్పటికీ గణపతిని ఇక్కడ గౌరవిస్తారు. బాలి దీవిలో అనేక గణపతి ఆలయాలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థ, నిర్మాణ సంస్థల్లో వినాయక విగ్రహాలు ఉంటాయి. ఇండోనేషియా కరెన్సీ నోటుపై కూడా గణపతి బొమ్మ ఉంది. ఇక్కడ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

### మహావల్లభ వినాయక దేవాలయం, అమెరికా


అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో వినాయక ఆలయం ఉంది. మహావల్లభ వినాయక దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని ఫ్లషింగ్ టెంపుల్‌గా పిలుస్తుంటారు. ఈ దేశంలోనూ అనేక ప్రదేశాల్లో దేవాలయాలు సైతం ఉన్నాయి.

# గంటకు 2.21లక్షల కిలోమీటర్ల వేగంతో అట్లాస్ తోకచుక్క ప్రయాణం.. నాసా ఏం చెప్పిందంటే..?



సౌరకుటుంబం ఆవల నుంచి వేగంగా దూసుకువస్తున్న '3ఐ/అట్లాస్' అనే తోకచుక్కతో భూమికి ఎలాంటి ప్రమాదం లేదని నాసా స్పష్టం చేసింది. సెకనుకు 61 కిలోమీటర్ల (అంటే గంటకు సుమారు 2.21 లక్షల కిలోమీటర్ల వేగం) అసాధారణ వేగంతో ఈ తోక చుక్క ప్రయాణిస్తుంది. ప్రస్తుతం ఈ తోకచుక్క కదలికలను నిరంతరం గమనిస్తున్నామని.. దాంతో భూమికి ఎలాంటి ప్రమాదం ఉండబోదని పేర్కొంది. మన సౌర వ్యవస్థకు చెందని ఖగోళ వస్తువులను గుర్తించడం ఇది మూడోసారి. గతంలో 2017లో 'ఔముమాముమా', 2019లో '2ఐ/బోరిసోవ్'ని శాస్త్రవేత్తలు గుర్తించారు. తాజాగా అట్లాస్ తోకచుక్క సౌరకుటుంబం ఆవల నుంచి వస్తున్న మూడో అతిథిగా పేరుకుంటున్నారు. దాని పేరులో 'ఐ' అక్షరం 'ఇంటర్‌స్టెల్లార్'ని సూచిస్తున్నది. ఈ తోకచుక్కను తొలిసారిగా ఈ ఏడాది జులై 1న చిలీలోని రియో హర్టాడోలో ఉన్న అట్లాస్ టెలిస్కోప్ ద్వారా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ తోకచుక్క సూర్యుడికి దగ్గరయ్యే కొద్దీ దీని వేగం మరింత పెరుగుతుంది నాసా పేర్కొంది. అక్టోబర్ 30 నాటికి ఇది సూర్యుడికి అత్యంత సమీపంగా.. అంటే సుమారు 21 కోట్ల కిలోమీటర్ల దూరానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇది అంగారక గ్రహ కక్ష్యకు కొద్దిగా లోపలి భాగంలో ఉంటుంది. భూమికి, ఈ తోకచుక్కకు మధ్య దూరం చాలా ఎక్కువగా ఉంటుందని నాసా క్లారిటీ ఇచ్చింది. ఈ తోకచుక్క భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు కూడా దాని దూరం సుమారు 27 కోట్ల కిలోమీటర్లు ఉంటుందని.. కాబట్టి భూమికి దీనివల్ల ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. హబుల్, జేమ్స్ వెబ్ వంటి శక్తిమంతమైన టెలిస్కోపుల ద్వారా దీని గమనాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. అక్టోబర్ చివరిలో సూర్యుడి దగ్గర నుంచి ప్రయాణించి, మార్చి 2026 నాటికి బృహస్పతిని దాటి తిరిగి మన సౌర వ్యవస్థ నుంచి శాశ్వతంగా దూరంగా వెళ్లిపోతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు.

# లివర్ క్యాన్సర్ ఎందుకు వస్తుంది..? ఇది ఉంటే కనిపించే లక్షణాలు.. తీసుకోవాల్సిన ఆహారాలు..!



ప్రపంచ వ్యాప్తంగా ఏటా అధిక శాతం మందిని కబలిస్తున్న ప్రధాన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఇది శరీరంలో అనేక భాగాలకు వస్తుంది. అలాగే లివర్‌కూ వ్యాప్తి చెందుతుంది. లివర్ క్యాన్సర్ అనేది ఒక తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధి. ఈ వ్యాధి వచ్చిన వారిలో లివర్ కణాలు డ్యామేజ్ అవుతాయి. దీంతో పలు తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను గమనిస్తే లివర్ క్యాన్సర్ ఉన్నట్లు ముందుగానే గుర్తించవచ్చు. దీంతో చికిత్స తీసుకుని లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. దీని వల్ల ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లివర్ క్యాన్సర్ ఉన్నవారిలో శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది.

### లివర్ క్యాన్సర్ లక్షణాలు..

లివర్ క్యాన్సర్ ప్రారంభంలో ఉన్నా కొందరిలో పలు లక్షణాల కనిపిస్తాయి. ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోతుంటారు. ఆకలి ఉండదు. కాస్త తిన్నా కూడా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం సహించదు. కడుపులో నొప్పిగా ఉంటుంది. వికారంగా ఉంటుంది. వాంతికి వచ్చినట్లు అనిపిస్తుంది. పచ్చ కామెర్లు వస్తాయి. అవి ఎన్ని రోజులు ఉన్నా కూడా తగ్గవు. పొట్ట మొత్తం ఉబ్బిపోయి కనిపిస్తుంది. చిన్న పనిచేసినా తీవ్రమైన అలసటగా అనిపిస్తుంది. నీరసంగా ఉంటారు. మూత్రం ముదురు రంగులో వస్తుంది. చిన్నపాటి దెబ్బ తగిలినా సులభంగా రక్తస్రావం అవుతుంది. చర్మం బాగా కందిపోయినట్లు అవుతుంది. ఇవన్నీ లివర్ క్యాన్సర్ వచ్చిందని తెలిపే లక్షణాలు.



### లివర్ క్యాన్సర్‌కు కారణాలు..

లివర్ క్యాన్సర్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. లివర్ సిర్రోసిస్ అనే సమస్య దీర్ఘకాలంగా ఉన్నవారికి, హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నా, మద్యం విపరీతంగా సేవిస్తున్నా, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ అనే సమస్య ఉన్నవారిలో, టైప్ 2 డయాబెటిస్ లేదా మెటబాలిక్ సింద్రోమ్ అనే సమస్య ఉన్నవారిలో, ఫంగస్ ఇన్ఫెక్షన్లు దీర్ఘకాలంగా ఉంటే, స్థూలకాయం ఉన్నవారిలో, పొగ తాగేవారికి లివర్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే లివర్ క్యాన్సర్ అనేది జన్యు సంబంధ సమస్యలు లేదా వంశ పారంపర్య కారణాల వల్ల కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

లివర్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే కచ్చితంగా చికిత్స తీసుకోవాలి. వ్యాధి ప్రారంభ దశలో ఉంటే లక్షణాలను ముందుగానే గుర్తిస్తే చికిత్స తీసుకుని ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అయితే లివర్ క్యాన్సర్ వ్యాధి బారిన పడిన వారు లేదా వ్యాధి రావొద్దని కోరుకునే వారు, లివర్ సమస్యలు ఉన్నవారు ఆహారంలో మార్పులు చేసుకుంటే మంచిది. దీంతో వ్యాధి మరింత ముదరకుండా ఉంటుంది. వ్యాధి రాకుండా కూడా అడ్డుకోవచ్చు. కాఫీని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే లివర్‌కు ఎంతో మేలు చేస్తుంది. లివర్ కణాలు డ్యామేజ్ అవకుండా కాఫీ రక్షిస్తుంది. కాఫీలో ఉండే సమ్మేళనాలు లివర్‌ను రక్షిస్తాయి. లివర్‌లో కొవ్వు చేరకుండా చూస్తాయి. లివర్ వాపులను తగ్గిస్తాయి. ఓట్‌మీల్ ను తీసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది లివర్‌లోని కొవ్వును కరిగించి లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గ్రీన్ టీని కూడా రోజూ తాగవచ్చు. వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటున్నా మేలు జరుగుతుంది. బెర్రీలు, ద్రాక్ష, చేపలు, ఆకుకూరలు, బీట్ రూట్, పప్పు దినుసులు, తృణ ధాన్యాలను రోజూ తింటుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. లివర్ క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుంది.

# దూసుకెళ్తున్న అరట్టై.. నిజంగా ఇది వాట్సాప్ కిల్లర్ అవుతుందా!

ఇప్పుడు మెసేజ్‌లు చేయాలన్నా.. ఫొటోలు, వీడియోలు షేర్ చేయాలన్నా అందరూ వాడుతున్న యాప్ వాట్సాప్. మెట్రో సిటీల్లోని కార్పొరేట్ బిజినెస్‌ల నుంచి పల్లెటూళ్లలో పొలం పనులు చేసుకునే రైతన్నల దాకా వాట్సాప్‌నే వాడుతున్నారు. కానీ ఇప్పుడు ఈ వాట్సాప్‌నకు పోటీగా ఒక యాప్ విపరీతంగా క్రేజ్ తెచ్చుకుంటుంది. అదే 'అరట్టై యాప్'. కొద్దిరోజులుగా దీనికి యూత్‌లో విపరీతమైన క్రేజ్ వస్తోంది. అది ఎలా ఉందంటే.. రోజుకు 3వేల సైన్‌అప్స్ నుంచి ఒక్కసారిగా 3.5 లక్షలకు చేరింది. అంటే ఈ మెసేజింగ్ యాప్ ఇప్పుడు వంద రెట్ల వృద్ధి సాధించింది. అందుకే దీన్ని చాలామంది వాట్సాప్ కిల్లర్‌గా పిలుస్తున్నారు. మరీ యాప్‌నకు ఒక్కసారిగా ఎందుకింత క్రేజ్ వచ్చింది? ఈ యాప్ స్పెషాలిటీ ఏంటి ఇప్పుడు తెలుసుకుందాం..




### అసలు అరట్టై అంటే ఏంటి?

తిమిళంలో అరట్టై అంటే మాట్లాడుకోవడం అని అర్థం. వ్యక్తిగత మెసేజ్‌లతో పాటు గ్రూప్‌చాట్, ఆడియో, వీడియో కాల్స్ షేర్ చేసుకోవడం కోసం ఈ యాప్‌ను తీసుకొచ్చారు. జోహో కార్పొరేషన్ ఈ యాప్‌ను రూపొందించింది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానం ఉపయోగించుకుని ఈ యాప్‌ను తయారుచేశారు.

### ఒక్కసారిగా ఎందుకు క్రేజ్ వచ్చింది?


నిజానికి ఈ యాప్ 2021లోనే విడుదలైంది. కానీ రీసెంట్‌గా ఈ యాప్‌నకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనికి స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునివ్వడం ఒక కారణంగా చెప్పొచ్చు. స్వదేశీ డిజిటల్ సొల్యూషన్స్‌ను వాడాలని ఆయన పిలుపునిచ్చిన తర్వాత క్రేజ్ వచ్చిన యాప్‌ల్లో అరట్టైనే నంబర్‌వన్ పొజిషన్‌లోకి వచ్చింది. ఈ యాప్ సోషల్‌మీడియాలోనూ తెగ వైరల్‌గా మారింది. దీంతో కేవలం మూడు రోజుల్లోనే ఈ యాప్‌లో సైన్‌అప్ అయ్యే యూజర్ల సంఖ్యలో 100 శాతం వృద్ధి వచ్చింది. అంతకుముందు రోజుకు 3వేల సైన్‌అప్‌లు ఉండగా.. ఆ తర్వాత 3.5లక్షలకు చేరింది. ఈ విషయాన్ని అరట్టై యాప్ కో ఫౌండర్ శ్రీధర్ వెంబు స్వయంగా తన ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో వెల్లడించారు. ఈ గ్రోత్ మరో 100 రెట్లు పెరిగినా సరే సరిపోయేలా సర్వర్లను ఎక్స్‌పాండ్ చేస్తున్నామని తెలిపారు.

### ఈ యాప్ ఫీచర్స్ ఏంటి?

వాట్సాప్ యాప్‌తో పోలిస్తే అరట్టైలో కొత్త ఫీచర్లు ఏమీ లేవు. కాకపోతే యూజర్లకు కావాల్సిన ప్రధాన ఫీచర్లు అయినా టెక్స్ట్, మీడియా ఫైల్ షేరింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. అలాగే ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే సదుపాయం కలదు. స్టోరీస్ కూడా పోస్టు చేసుకోవచ్చు. ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ డివైజ్‌లలో దీన్ని లాగిన్ చేసుకోవచ్చు. డెస్క్‌టాప్ యాప్స్, ఆండ్రాయిడ్ టీవీ ఇంటిగ్రేషన్ కలదు. ఇక యాప్ క్రియేటర్స్‌కు, బిజినెస్ కంపెనీలకు మంచి ఉపయోగకరమనే చెప్పొచ్చు. తమ ఛానల్ల ద్వారా అప్‌డేట్స్ షేర్ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో కల్పించారు. ఈ యాప్‌కు మొగ్గు చూపడానికి మరో కారణం ప్రైవసీ. ఇందులో యూజర్ డేటాను మానిటైజ్ చేయబోమని జోహో కంపెనీ చెప్పడం యూజర్లను తెగ ఆకట్టుకుంటుంది.

### వాట్సాప్‌నకు ప్రత్యామ్నాయం అవుతుందా?

అరట్టై యాప్‌నకు వస్తున్న క్రేజ్ చూసి చాలామంది దీన్ని వాట్సాప్ కిల్లర్‌గా పిలుస్తున్నారు. కానీ 500 మిలియన్‌లకు పైగా యూజర్లు ఉన్న వాట్సాప్‌నకు అరట్టై ఛాలెంజ్ ఇవ్వడం అంత సులువైన విషయం కాదని టెక్ నిపుణులు చెబుతున్నారు. రీసెంట్‌గా ఈ యాప్‌నకు పెరుగుతున్న యూజర్లతో సర్వర్లు మెయింటైన్ చేయడమే ఈ జోహో కంపెనీకి కష్టంగా మారింది. దీనివల్ల ఓటీపీలు ఆలస్యంగా రావడం, కాంటాక్ట్‌లు సింకింగ్ కాకపోవడం, కాల్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు ఎదురయ్యాయి. దీన్ని జోహో కూడా అంగీకరించింది. ఆ సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపింది. ఇక అరట్టై యాప్‌ను కొత్త ఫీచర్లతో నవంబర్‌లో మళ్లీ రిలీజ్ చేయాలని అనుకుంది. కానీ ఇప్పుడొచ్చిన బూమ్‌తో సర్వర్లను బలోపేతం చేయడంపైనే కంపెనీ దృష్టిసారించింది. ఈ సమస్యలు అన్నింటినీ పరిష్కరించి, ఎప్పటికప్పుడు అప్‌డేట్లు, కొత్త ఫీచర్లు చేర్చుకుంటూ వెళ్తే కచ్చితంగా వాట్సాప్‌నకు ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉందని టెక్ నిపుణులు చెబుతున్నారు.






## క్షయ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత
## సిద్ధిపేట అవగాహన కార్యక్రమంలో అధికారులు




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 24:ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా నాసర్‌పుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ రెండో దశ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీహెచ్ ధనరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 96 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, 100 రోజుల పాటు ప్రతి గ్రామంలో టిబి నిర్ధారణ పరీక్షలు




నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ బాధితులు, సాధారణ ప్రజలతో పాటు 14 సంవత్సరాల పైబడిన లక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్షలు, పోర్టబుల్ ఎక్స్‌రే ద్వారా స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ప్రమాదానికి గురయ్యే వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, డాట్స్ విధానంతో రోగులకు ఇంటివద్దే ఉచిత చికిత్స అందిస్తూ పూర్తి కోర్సు (6 నెలలు) పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలో గజ్వేల్, సిద్ధిపేట జిల్లా ఆసుపత్రి, ఆర్విఎం మెడికల్ కాలేజ్, నంగునూర్, చేర్యాల్, దుబ్బాక, హుస్నాబాద్, బెజ్జంకి కేంద్రాల్లో ఉచిత టిబి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే నిక్షయ పోషణ పథకం కింద రోగులకు ప్రతినెల రూ.1000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 28న జాతీయ
## లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి మంచి అవకాశం



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ తెలిపారు.కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ సంబంధిత కేసులు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్, చెక్ బౌన్స్ వంటి కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాన్ని సంప్రదించి ఇరువర్గాలు ముందుకు వస్తే లోక్ అదాలత్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు.చిన్న చిన్న కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని, న్యాయ విభాగం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు వేగంగా న్యాయం లభిస్తుందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీస్ బృందం
## అవగాహనా సదసు నిర్వించారు




లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మర్చి 24మైనర్లపై జరుగు నేరాలు ప్రేమలు మోసాలులిసైబరు నేరాలు,వేసవి కాలంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై గౌరవనీయులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం పిట్లం సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.వెంకటరావు గారి చూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం షి టీమ్ నం 8712686094 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మానవ అక్రమ రవాణా




గురించి వివరించడం మైనది మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని.తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో పిట్లం హెడ్ కానిస్టేబుల్ శ్రీ.ఖ.శ్రీనివాస్. బాన్స్వాడ షి టీమ్.సభ్యులు/రాజ.అనిల్ భౌజ.పార్వతి /రాజ.రాజేంద్ర కుమార్ హెడ్ మాస్టర్ శ్రీ.హరిసింగ్ గారు మరియు ఉపధ్యాయు బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటర్ నమోదు వేగవంతానికి బూత్ లెవెల్
## ఏజెంట్లు వెంటనే నియమించాలి: కలెక్టర్ హేమావతి




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి24:సిద్ధిపేట జిల్లాలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. హేమావతి సూచించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలంటే ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేయడం అవసరమని అన్నారు.2002 మరియు 2025 ఓటర్ జాబితాలను సరిపోల్చి కొత్త ఓటర్ల నమోదు, తొలగింపుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు తక్షణమే బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు.అలాగే శాసనసభ నియోజకవర్గాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకుడు మోహన్ లాల్, బీజేపీ భైరీ శంకర్, కాంగ్రెస్ అనిల్ కుమార్, ఎఐఎంఐఎం మునీర్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి...
# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ

అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి- 24:లోకల్ గైడ్ :అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ., అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న విద్యారంగ,
# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి24(లోకల్ గైడ్ న్యూస్):విద్యా రంగ బడ్జెట్ ను సవరించి 20% వరకు పెంచాలి,హనుమకొండ కలెక్టరేట్ ముందు టీచర్ల భారీ నిరసన ప్రదర్శన,తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ వందలాది మంది ఉపాధ్యాయులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనకు హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ పాలకులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి ప్రస్తుత బడ్జెట్లో కేటాయించిన 8.22 శాతం నుండి 20 శాతం వరకు పెంచి బడ్జెట్ ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కునారిల్లుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే ప్రభుత్వ పాఠశాలలకు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, కంప్యూటర్, గ్రంథాలయ నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకం, పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టడం మొదలగునవి బడ్జెట్ పెంచడం వల్లనే సాధ్యమవుతుందన్నారు. గతపిఆర్సి గడువు 2023 జూలై తో ముగిసి 33 నెలలు కావస్తున్న నేటి బడ్జెట్లో కొత్త పిఆర్సి ప్రస్తావన లేకపోవడం, బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలకు




ప్రస్తుత బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్చి 2024 అనంతరం రిటైర్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తున్నందున పదుల సంఖ్యలో ఉద్యోగులు మరణించారని, వెంటనే రిటైర్మెంట్ ప్రయోజనాలను ఏకకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు దాచిపెట్టుకున్న జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ తదితర పెండింగ్ బిల్లులను ఈ-కుబేర్ లో సంవత్సరాల తరబడి మూలుగుతున్నాయని, పెండింగ్ ఆర్థిక బిల్లుల కు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి విడుదల చేయాలని కోరారు.టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీమాంజనేయులు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు శ్రమదోపిడికి గురవుతున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేళ్లను వర్తింపజేయాలని, సమ్మె కాలపు జీతాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, గిరిజన, ఆశ్రమ రెసిడెన్షియల్ టీచర్లకు డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ మాట్లాడుతూ జీవిత భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ప్రభుత్వ కారణాలలో ఆలస్యమైన 2003 డిఎస్సీ టీచర్లకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వెంటనే పాత పింఛను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, కుమారస్వామి, సిహెచ్ రాజేంద్రం, వీరభద్రం, కార్యదర్శులు జి రమేష్, అన్నారెడ్డి, అంకం శ్రీనివాస్, చక్రునాయక్ ,సత్తార్ , సీనియర్ నాయకులు జి నటరాజ్, పి జయప్రకాష్, అంకతి సదానందం, సుదర్శన్, ఎస్.కుమారస్వామి , రాజేందర్ , బి.సారయ్య, భాస్కర్, బిక్షపతి, శ్రీరామ్, కొమురయ్య, సారయ్య, చంద్రమౌళి, రాజు, మల్లేశం, రవీందర్,చందర్ నాయక్,సదానందం, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంయుక్త
## ఫౌండేషన్ కోర్సుగురుంచి అవగాహనా కల్పించ్చారు కార్యక్రమంలో.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రత్యేక సెషన్ లో "ఒత్తిడిలో స్థైర్యం: 2025 కామారెడ్డి వరదలను ఎదుర్కోవడం & వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉన్న జిల్లాలను నిర్మించడం" అనే అంశంపై ప్రసంగించారు.




లోక్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 24: ఎం.సి.ఆర్. హెచ్ఆర్డి ఇన్స్టిట్యూట్ కోర్సు డైరెక్టర్ హెచ్. +అరుణ్ కుమార్, ×ూూ (రిటైర్డ్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని డా. ఎం.సి.ఆర్. హెచ్ఆర్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంయుక్త ఫౌండేషన్ కోర్సు కార్యక్రమంలో భాగంగా, కామారెడ్డి జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్, ×ూూ మంగళవారం ప్రత్యేక సెషన్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన "ఒత్తిడిలో స్థైర్యం: 2025 కామారెడ్డి వరదలను ఎదుర్కోవడం & వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉన్న జిల్లాలను నిర్మించడం" అనే అంశంపై ప్రసంగించారు. ప్రకృతి విపత్తుల సమయంలో సమర్థవంతమైన పరిపాలన, వేగవంతమైన స్పందన, సమన్వయంతో కూడిన చర్యలు ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.2025లో కామారెడ్డి జిల్లాలో సంభవించిన వరదలను ఎదుర్కొనే సమయంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను వివరిస్తూ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ప్రజల తరలింపు, సహాయక చర్యలు, విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలను ఆయన వివరించారు.అలాగే, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో జిల్లాలను మరింత ప్రతిస్పందనాత్మకంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన 215 మంది గ్రూప్-1 అధికారుల శిక్షణార్థులు పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన అధికారులు ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.



## శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో
## ప్రాణ రక్షణ - హై రిస్క్ గర్భధారణల్లో ప్రతి నిమిషం విలువైనదే..

- మెడికవర్ హాస్పిటల్స్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు...వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి24(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వరంగల్ వంటి జిల్లా ల్లో హైరిస్క్ గర్భధారణలు ,అకాల ప్రసవాల సందర్భాల్లో సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని మెడికల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ నీయోనేటాలజిస్ట్ డా. రవీందర్ రెడ్డి పరిగె, పీడియాట్రిక్ సర్జన్ డా. మధుమోహన్ మాట్లాడుతూ అకాలంగా జన్మించిన శిశువుల జీవన శాతం , వారి దీర్ఘకాలిక అభివృద్ధి ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు, సమయానుకూల నిర్ణయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు , విభాగాల మధ్య సమన్వయంపై ఆధారపడి ఉంటాయని వైద్యులు తెలిపారు. 2324 వారాల్లో జన్మించిన అత్యంత అకాల శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్‌లో అత్యాధునిక ఎన్ఐసీయూ (చీ×జఖ) సదుపాయాలు, 24 గంటల నీయోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ మద్దతు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సాక్ష్యాధారిత చికిత్సా విధానాలు , కఠినమైన ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యల ద్వారా అకాల శిశువుల్లో మెరుగైన చికిత్సా ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అశ్విత తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\